APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 24-10-2024 | సంపుటి : 15 | సంచిక : 114 | పేజీలు : 12 | వెల : 5/-



సియోల్‌లో తెలంగాణ మంత్రుల పర్యటన

2లో



దీపావళి నుంచి కొత్త రెవెన్యూ చట్టం

2లో

# రేవంత్ రెడ్డి ఆలోచన ఏంటి?

- సీఎం మౌనంతో అధికారుల మల్లగుల్లాలు
- ధరలు పెంచటంతో ఆదాయం ఖజానా నిండే అవకాశం
- ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతూ కావాల్సిన నిధుల కోసం వేట
- విద్యుత్ చార్జీలనుపెంచే అవకాశం పరిశీలించమని సీఎం సూచన
- అధికారుల ప్రతిపాదనలపై సీఎం మౌనానికి కారణం ఏంటి?
- సచివాలయ వర్గాల్లో తీవ్రస్థాయిలో జరుగుతున్న చర్చ



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ధరలు పెంచితే ఆదాయం వచ్చేది, ఖజానా నిండేది. ఆరు గ్యారంటీలు అమలయ్యేది. ఇదీ సీఎం రేవంత్‌కు అధికారులు చేసిన ప్రతిపాదన. మద్యం ధరలు,విద్యుత్,ఎల్ఆర్ఎస్ చార్జీలు పెంచేద్దామని సూచించగారేవంత్ పెదవి విరిచినట్లు టాక్! ప్రస్తుతానికి ఇవన్నీ పక్కనపెట్టమని చెప్పారట. రేవంత్ నిర్ణయం వెనక కారణం ఏంటి? అధికారుల ప్రతిపాదనలపై మౌనానికి కారణం ఏంటి? సచివాలయవర్గాల్లో జరుగుతున్న చర్చ ఏంటి?

### ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతూ నిధుల కోసం వేట

తెలంగాణ సర్కార్ ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీల అమలుతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం నిధుల కొరత రేవంత్ సర్కార్‌ను తీవ్రంగా వేధిస్తోంది. ఇప్పటికే రైతు రుణమాఫీ కోసం సుమారు 18 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన తెలంగాణ ప్రభుత్వం 2లక్షలపైన పంట రుణాలను మాఫీ చేసేందుకు కావాల్సిన 13వేల కోట్ల రూపాయల నిధుల కోసం వేట కొనసాగిస్తోంది.

### అమలు చేయని రైతుభరోసా

ఇక అటు గతేడాది డిసెంబర్‌లో అమలు చేయాల్సిన రైతుభరోసా ఇంతవరకు అమలు చేయలేదు. రైతుభరోసా కోసం కనీసం 20 వేల కోట్ల రూపాయలు కావాలని అంచనా. ఆరు గ్యారంటీల హామీల్లో ని మహిళలకు నెలకు 25వందల రూపాయల పథకం అమలు చేయాల్సి ఉంది. దళితబంధు, మూసీప్రక్షాళనలాంటి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధుల కొరత ఉంది.

### మద్యం ధరలను పెంచితే?

ఓ వైపు హామీలు మరోవైపు అభివృద్ధి పథకాలు వీటన్నంటికి నిధుల కోసం ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని సీఎం రేవంత్, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. రెండు నెలల పాటు కసరత్తు చేసి ఆదాయపెంపుపై ఆ అధికారులు ప్రభుత్వానికి సిఫారసులు చేసినట్లు తెలుస్తోంది. ప్రధానంగా భూముల రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచాలని అందులో సూచించారని తెలుస్తోంది. రాష్ట్రంలో మద్యం ధరలను పెంచాలని కూడా చెప్పారట. ఎక్సైజ్ శాఖ ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరుతుండగా మద్యం ధరలను పెంచితే ఆదాయం పెరుగుతుందని ప్రపోజల్ పెట్టారని తెలుస్తోంది.అటు విద్యుత్ చార్జీలను కొంతమేర పెంచే అవకాశాన్ని పరిశీలించాలని రేవంత్ సర్కార్‌కు అధికారులు

మిగతా 2వ పేజీలో...



# జీవన్ రెడ్డి కోసం రంగంలోకి కేటీఆర్!

- జీవన్‌రెడ్డి వ్యాఖ్యలకు మద్దతు
- రాయితో కొట్టాల్సింది ఎవరిని?
- ఫిరాయించిన ఎమ్మెల్యేలనా !

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోసంరంగంలోకి కేటీఆర్ దిగారు. జీవన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మద్దతుగా నిలిచారు. పార్టీ మారిన నేతలపై వేటువేయాలని జీవన్‌రెడ్డి అన్న వ్యాఖ్యలను షేర్ చేశారు. రేవంత్ రెడ్డి గారూ!మీ సొంత పార్టీ నేతనే మీరు చేసిన ఎమ్మెల్యేల ఫిరాయింపులు అప్రజాస్వామికమని దుర్మార్గమైన చర్య అని సూటిగా వేలెత్తి చూపుతున్నారని ఫైర్ అయ్యారు. ఇప్పటికైనా మీరు లెంపలేసుకుంటారా? జీవన్ రెడ్డి లాంటి సీనియర్ నాయకుడే ఇది కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకం అని మీ దిగజారుడు రాజకీయాలపై దుమ్మెత్తి పోశారని నిప్పులు చెరిగారు. ఇప్పటికైనా మీరు చేసిన తప్పును ఒప్పుకుంటారా? క్షమాపణ చెబుతారా?అంటూ ఆగ్రహించారు. మీరు గడప గడపకు వెళ్లి చేర్చుకున్న బీఆరఎస్ ఎమ్మెల్యేలపై చట్టప్రకారం వేటు వేయల్సిందేనని పట్టుబడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఫిరాయింపు ఎమ్మెల్యేల పై చర్యలు ఉంటాయా ? ఇప్పుడు రాయితో కొట్టాల్సింది ఎవరిని? ఫిరాయించిన ఎమ్మెల్యేలనా ? ప్రోత్సహించిన మిమ్ములనా ? అంటూ పోస్ట్ పెట్టారు కేటీఆర్.

# సీఎం వెనుక కుట్ర చేస్తున్నదెవరు?

- బీజేపీ నేతల వ్యాఖ్యలతో రాజకీయాల్లో కలకలం
- ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన కాంగ్రెస్ స్వప్నం
- ప్రతిపక్షాల విమర్శలకు సొంత పార్టీలో స్పందన కరువు
- తాజాగా రెండు ఘటనల్లో రేవంత్‌కి మంత్రుల నుంచి వ్యతిరేకత?



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు జరిగాక దశాబ్ద కాలం తర్వాత కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి వచ్చింది.ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన కాంగ్రెస్ స్వప్నం నెరవేరింది. సీఎంగా రేవంత్ రెడ్డి ఎన్నికయ్యారు. దాదాపు పది నెలలుగా సీఎంగా రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్న నేపథ్యం. కానీ రేవంత్ రెడ్డి సీఎం ఐన కొత్తలో అనేక ప్రచారాలు తెలంగాణ రాజకీయాల్లో కొనసాగుతూ వస్తున్నాయి. సీఎంగా రేవంత్ రెడ్డి ఎక్కువ రోజులు ఉండరని కొందరు, సీఎం రేవంత్ రెడ్డిని కొందరు సొంత పార్టీ నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని మరి కొందరు ఇలా రకరకాలుగా ప్రచారాలు జరిగాయి.కాంగ్రెస్ కు కేవలం 64 మంది ఎమ్మెల్యేలే ఉన్నారు.వీరిలో కొందరు రేవంత్ రెడ్డిని వ్యతిరేకిస్తున్నారని టాక్ నడిచింది.ఈ ప్రచారాల నడుమనే లోక్ సభ ఎన్నికలు వచ్చాయి. ఎన్నికల్లో రేవంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ 8 సీట్లు గెలుచుకుంది. ఇదే సందర్భంలో కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.దీంతో కాంగ్రెస్ మరింత సుస్థిరంగా మారింది. అటు తర్వాత

మిగతా 2వ పేజీలో...



# ఎంపీ సీట్లు 848!

- పెరగనున్న పార్లమెంట్ స్థానాలు
- నార్త్ దే ఆధిపత్యం, సౌత్ కి భారీ నష్టం
- జనాభా ఎక్కడ ఎక్కువ ఉంటే అక్కడ ఎక్కువ సీట్లు
- జనాభా నియంత్రణ ఫలితం
- దక్షిణాది రాష్ట్రాలకు రానున్న ముప్పు
- కేంద్రంలో రాజకీయ ఆధిపత్యం పూర్తిగా ఉత్తరాది వారి చేతుల్లోకి
- ఏపీ సీఎం చంద్రబాబు, తమిళ సీఎం స్టాలిన్ జనాభాపై వ్యాఖ్యలు
- ఏకంగా దక్షిణాది రాష్ట్రాల ఉద్యమంగా మారుతుందా అన్న చర్చ

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
మరో రెండేళ్లలో లోక్ సభలో ఉన్న 543 ఎంపీ సీట్లు 543 నుంచి 848 దాకా పెరుగుతాయని అంటున్నారు. కొత్త నియోజకవర్గాలు పుట్టుకుని వస్తాయన్నమాట. అలా కనుక జరిగితే జనాభా ప్రాతిపదికన ఈ సీట్ల విభజన ఉంటుంది.అంటే జనాభా ఎక్కువ ఎక్కడ ఎక్కువ ఉంటే వారికి ఎక్కువ సీట్లు వస్తాయి. తక్కువ ఉన్న చోట తక్కువే. ఈ పరిణామంతో ఉత్తరాది రాష్ట్రాల కు భారీ లాభం కలుగుతుందని అంటున్నారు. అంతే కాదు 2026 తరువాత లోక్ సభ సీట్లు పెరిగితే కేంద్రంలో రాజకీయ ఆధిపత్యం పూర్తిగా ఉత్తరాది వారి చేతుల్లోకి పోతుంది అని అంటున్నారు. జనాభా

మిగతా 2వ పేజీలో...

# దీపావళి నుంచి కొత్త రెవెన్యూ చట్టం

- భూముల రిజిస్ట్రేషన్, రెవెన్యూ వ్యవహారాలు సులభతరం
- దీని ప్రయోజనాలను రైతులెలా అనుభవిస్తారో ఎదురు చూడాలి



**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ ప్రభుత్వం దీపావళి పండుగ సందర్భంగా కొత్త రెవెన్యూ చట్టం (ఆర్ వీఆర్ 2024) ప్రవేశపెట్టనుంది. ఈ చట్టం ద్వారా రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేషన్, రెవెన్యూ వ్యవహారాలు మరింత సులభతరం చేయాలని లక్ష్యంగా పెట్టుకు న్నారు. ఈ కొత్త చట్టం ప్రకారం, భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేయనున్నారు. దీని వల్ల ప్రజలు ఆన్‌లైన్‌లోనే తమ భూముల వివరాలను నమోదు చేసుకోవచ్చు. అలాగే, భూముల రిజిస్ట్రేషన్ కోసం అవసరమైన డాక్యుమెంట్లను కూడా ఆన్‌లైన్‌లోనే సమర్పించవచ్చు. రెవెన్యూ శాఖ అధికారులు ఈ కొత్త చట్టం ద్వారా భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని భావిస్తున్నారు. దీని వల్ల ప్రజలకు సమయం మరియు డబ్బు ఆదా అవుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది. ఇంకా, ఈ చట్టం ద్వారా భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అవినీతి తగ్గించేందుకు కూడా చర్యలు తీసుకోనున్నారు . ఈ కొత్త చట్టం అమలులోకి వచ్చిన తర్వాత ప్రజలు దీని ప్రయోజనాలను ఎలా అనుభవిస్తారో? చూడాలి.

# సియోల్‌లో తెలంగాణ మంత్రుల పర్యటన

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
హైదరాబాద్ లో మూసీనది ప్రక్షాళన చేసే దిశగా రేవంత్ ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఈ క్రమంలోనే ఇటీవల తెలంగాణ మంత్రులు దక్షిణకొరియాపర్యటనకు వెళ్లారు. ఆ దేశ రాజధానీనగరమైన సియోల్లో ప్రస్తుతం మంత్రులు, అధికారుల బృందం పర్యటిస్తోంది. అక్కడ ప్రవహిస్తున్న హాన్, చియోంగ్చి-యాన్ నదులను పరిశీలిస్తున్నారు. ఈ నదుల పునరుజ్జీవం కోసం చేపట్టిన ప్రాజెక్టుల వివరాలు, అనుసరించిన విధానాలను తెలుసుకుంటున్నారు. అదే పద్ధతిలో తెలంగాణలో కూడా మూసీ నదిని ప్రక్షాళన చేయాలని భావిస్తున్నారు.
దక్షిణ కొరియాలోని ఉత్తరం వైపు ఉన్న తెబెక్ సన్మేక్ పర్వాతాల్లో హాన్ నది పుట్టింది. సియోల్ నగరంలో ఇది సుమారు 40 కిలోమీటర్ల మేర ప్రవహిస్తోంది. ఆ తర్వాత పశ్చిమాన ఉన్న ఎల్లో సీ లో కలుస్తుది. గతంలో హాన్ నది నీటిని సియోన్ ప్రజలు తాగునీరుగా వాడుతుండేవారు. వలసలు, పరిశ్రమలు పెరగడంతో హాన్తో పాటు ఆ నది కూడా కలుషితంగా మారింది. అయితే 2006 నుంచి 2011 మధ్య హన్ నది అభివృద్ధి జరిగింది. ఆ సమయంలో అక్కడ మేయర్ గా పనిచేసిన ఓ-షే-హూన్ ఆధ్వర్యంలో హాన్ నది పునరుజ్జీవం పేరిట ఈ అభివృద్ధిని చేపట్టారు.

### సియోల్ నగరంలో ఎలా అభివృద్ధి చేశారంటే ?



మురుగు నీరు నదిలోకి రాకుండా 4 మురుగు నీటి శుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేశారు. వీటిలో శుద్ధి చేసిన సగం నీటిని నదిలోకి , మిగిలిన సగం నీటిని తాగడానికి, ఇతర అవసరాల కోసం వినియోగిస్తున్నారు. నది పొడవున హైవే, చుట్టుపక్కల భారీ అపార్ట్మెంట్లను నిర్మించారు. అలాగే భారీ సంఖ్యలో కన్వె-న్షన్ సెంటర్లు, కాన్ఫరెన్స్ హాళ్లు, భారీ రెస్టారెంట్లు, హొటళ్లు నిర్మించారు. నదికి ఇరువైపులా తేలియాడే రెస్టారెంట్లు, రూఫ్టాప్ గార్డెన్లు, కేఫటేరియాలు, 40కిపైగా షాపింగ్ కాంప్లెక్సు ఏర్పాటు చేశారు. నదిలో బోటింగ్, నదీతీరం వెంబడి సైక్లింగ్, వాకింగ్ ట్రాక్స్,పార్క్ లను కూడా నిర్మించడం తో నిత్యం సందర్శకులు ఆ ప్రాంతాలకు వస్తూనే ఉంటారు. ఏటా సగటున 6.69 కోట్ల మంది పర్యాటకులుసియోల్ కు వస్తున్నారు.

### మూసీ పక్కనే ఇరు వైపులా నిర్మించుకున్న ఇళ్లు

వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లో మూసీ నది పుట్టింది. హైదరాబాద్ లో ఈ నది దాదాపు 58 కిలోమీటర్ల మేర ప్రవహిస్తోంది. గతంలో హైదరాబాద్ వాసులు మూసీ నది నీళ్లు తాగేవారన్న సంగతి తెలిసిందే! ఇక్కడ కూడా వలసలు, పరిశ్రమలు పెరగడంతో నది కలుషితమైంది. ఇప్పటికీ చాలా మంది మూసీ నది వెంట దుర్వాసన వస్తుంటోంది. ఇప్పటికీ చాలామంది పేదలు మూసీ నది పక్కనే నివసిస్తున్నారు. మూసీ నది హైదరాబాద్ దాటి కృష్ణా నదిలో కలిసి ఆ తర్వాత బంగాళఖాతంలోకి వెళ్తుంది.
భవిశ్యత్‌లో మూసీనది ఎలా మారనుందంటే?
తొలిదశలో మూసీ నది ప్రవాహక ప్రాంతం అభివృద్ధి చేస్తారు. నదికి ఇరువైపుల రిటైనింగ్ వాల్ నిర్మిస్తారు. రెండో దశలో నదికి ఇరువైపుల 50 మీటర్ల పరిధిలో బఫర్జోన్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారు. 55 కిలోమీటర్ల మేర రెండు వైపుల విశాలమైన రోడ్లు నిర్మిస్తారు. అలాగే పార్కులు, హొటళ్లు, పర్యాటక కేంద్రాలు, గేమింగ్ డోన్స్, సైకిల్ ట్రాకులు, వాకింగ్ ట్రాకులు, సినిమా థియేటర్లు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తారు. అలాగే మూసీపై దాదాపు 50 పైగా వంతెనలు నిర్మిస్తారు. బోటింగ్ కూడా ఏర్పాటు చేస్తారు. బస్ స్టాప్ మెట్రోకు అనుసంధానిస్తూ రోడ్లు నిర్మిస్తారని సమాచారం.

# ఎంపీ సీట్లు 848

మొదటిపేజీ తరువాయి..
నియంత్రణలో మంచి ఫలితాలు సాధించినందుకు దక్షిణాది రాష్ట్రాలకు ఈ శిక్షనా అన్న చర్చ ఇపుడు బయల్దేరింది. మంచికి పోతే చెడునా అని అంటున్నారు. ఈ దేశంలో ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్ వంటి వాటికే ఎక్కువ లాభం ఉంటుందని అంటున్నారు. ప్రస్తుతం 80 ఎంపీ సీట్లతో యూపీ రాజుగా ఉంది. ఆ సంఖ్య కాస్తా 143కి పెరుతుంది అని అంటున్నారు. అలాగే బీహార్ కి 40 ఎంపీ సీట్లు ఉంటే అది 79 అవుతుంది అని అంటున్నారు. అలాగే ఇతర ఉత్తరాది రాష్ట్రాలు కూడా లబ్ది పొందుతాయి. అదే సౌత్ ఇండియాలో చూసుకుంటే ప్రస్తుతం ఉన్న 129 ఎంపీ సీట్ల నుంచి 165కి పెరుగుతాయి అని అంటున్నారు. అంటే చాలా స్వల్పంగా అన్న మాట. తెలంగాణాలో ప్రస్తుతం 17 ఉంటే అవి 23కి, ఏపీలో 25 నుంచి 31కి అంటే జస్ట్ ఆరు సీట్లు మాత్రమే పెరుగుతాయన్న మాట. అలాగే కర్ణాటకలో 28 నుంచి 41కి, తమిళనాడులో 39 నుంచి 49కి పెరుగుతాయని అంటున్నారు. కేరళలో 20 సీట్లలో పెద్దగా పెరగవు అని అంటున్నారు. ఇక ఈ దేశంలో 1972లో జనాభా ప్రాతిపదికన లోక్ సభ సీట్ల పునర్వ్యవస్థీకరణ జరిగింది. మళ్ళీ 2026లో జనాభా ప్రాతిపదికగానే లోక్ సభ సీట్ల పునర్ వ్యవస్థీకరణ చేపడతారు. అదే కనుక జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు ఎంతో నష్టం జరుగుతుంది. దాంతో జనాభా ప్రాతిపదికన అన్న కొలమానం వద్దని దక్షిణాది రాష్ట్రాలు కోరుతున్నాయి. మరో వైపు ఏపీ సీఎం చంద్రబాబు అయితే ఎక్కువ మంది పిల్లలను కనాలని కోరుతున్నది కూడా ఇందుకోసమే అని అంటున్నారు. ఆయన భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకుని కూడా ఈ ఆలోచన చేస్తున్నారు. జపాన్ చైనా సహా చాలా దేశాలు జనాభా కొరత సమస్యను ఎదుర్కొంటున్నారు. ఆ పరిస్థితి ఏపీకి రావద్దు అని ఆయన అంటున్నారు. మరో వైపు తమిళనాడు సీఎం స్టాలిన్ కూడా నవ దంపతులు కనీసంగా పదహారు మంది పిల్లలను కనాల ని పిలుపు ఇస్తున్నారు. ఈ విధంగా సంతానమే సౌభాగ్యం అన్న సీఎం ల నినాదం వెనక లోక్ సభ సీట్లుకూడా ఉన్నాయని అంటున్న నేపథ్యం. నిజానికి జనాభా నియంత్రణ అన్నది ఆహార కొరతను దృష్టిలో ఉంచుకుని కొన్ని దశాబ్దాల క్రితం చేసినది అని అంటున్నారు. ఇపుడు సంతానోత్పత్తి బాగా తగ్గిందని మరీ ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు ఈ విషయంలో బాగా వెనకబడి ఉంటే ఉత్తరాది రాష్ట్రాలు ముందుకు సాగుతున్నాయని ఫలితంగా దేశంలో అన్ని రకాల వాటాలు వారికే పోతునాయన్న చర్చ మేధావి వర్గంలో ఉంది. ఏది ఏమైనా ఎక్కువ మంది పిల్లలను కనాలి అని ఇద్దరు సీఎంలు ఏకకాలంలో పిలుపు ఇచ్చారు. ఇది ఏకంగా ఉద్యమంగా మార-ుతుందా? అన్నది ప్రస్థుతం దక్షిణాది రాష్తాల రాజకీయ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది.

# కుట్ర చేస్తున్నదెవరు?

మొదటిపేజీ తరువాయి..
రేవంత్ రెడ్డి కాస్తా పాలన మీద దృష్టి పెట్టారు. రుణమాఫీ, హైడ్రా, వంటి కీలక నిర్ణయాలతో పూర్తి స్థాయిలో దూకుడు కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా రుణమాఫీతో రేవంత్ రెడ్డి తన గ్రాఫ్ ను కొంత మేర పెంచుకున్నారని కాంగ్రెస్ లో ప్రచారం నడిచింది. రుణమాఫీ తర్వాత హైడ్రా అంటూ కొత్త నినాదాన్ని రేవంత్ రెడ్డి ఎత-్తుకున్నారు. నగరంలోని చెరువుల్ని కాపాడడమే హైడ్రా లక్ష్యం అంటూ కొత్త పంథాలో దూసుకెళ్లాడు. దీంతో తెలంగాణ రాజకీయాలను తన చుట్టే తిప్పుకున్నారు. రుణమాఫీ,హైడ్రా లాంటి వాటితో రేవంత్ రెడ్డి తన పదవిని సుస్థిరం చేసుకున్నారని రాజకీయవర్గాల్లో చర్చ జరిగింది. ఇదే సమయంలో అటు కాంగ్రెస్ పెద్దలు కూడా రేవంత్ రెడ్డికి మద్దతుగా నిలవడంతో కాంగ్రెస్ లోని కొందరు సీనియర్లు తప్పని పరిస్థితుల్లో రేవంత్ కు సపోర్ట్ గా నిలవాల్సి వచ్చింది. రేవంత్ రెడ్డి ఇటు ప్రభుత్వంలోను అటు పార్టీలోను నెమ్మదిగా పూర్తి స్థాయిలో పట్టు సాధించుకున్నారు. తాను అనుకున్నట్లుగానే తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ కు ఆమోద ముద్ర కూడా వేయించుకోగలిగారు. దీంతో రేవంత్ రెడ్డికి ఇక తిరుగులేదని అందరూ అనుకుంటున్నారు. ఇలాంటి తరుణంలో కొన్ని సంఘటనలు రాజకీయంగా రేవంత్ రెడ్డిని కొంత ఇబ్బంది పెట్టాయి. అలాంటి వాటిలో హైడ్రా ఒకటి కాగా మరొకటి ఇటీవల సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం పై దాడి ఘటన. ఈ రెండు ఘటనల్లో రేవంత్ రెడ్డికి కీలకమంత్రుల నుంచి సరైన మద్దతు లభించేలేదని కాంగ్రెస్ లోనే చర్చ జరిగింది. ప్రతిపక్షాలు ఒకవైపు ప్రభుత్వంపై, రేవంత్ రెడ్డిపై విరుచుకుపడుతుంటే సొంత పార్టీ కీలక నేతలు మాత్రం సరిగ్గా స్పందించలేదని గాంధీ భవన్ లోనే గుసగుసలు వినిపించాయి. ఇలాంటి తరుణంలో ఇద్దరు బీజేపీ ముఖ్య నేతలు చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో కలకలం సృష్టిస్తున్నాయి. రేవంత్ రెడ్డిని పదవి నుంచి దించడానికి కొందరు కాంగ్రెస్ నేతలే కుట్ర చేస్తున్నారని ఆ బీజేపీ నేతలు మాట్లాడంపై ఇప్పుడు సంచలనంగా మారింది. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పెద్ద దుమారాన్ని రేపుతున్నాయి. కాంగ్రెస్ లోని కొందరు నేతలు సీఎం పదవి కోసం గోతికాడి నక్కల్లా ఎదురు చూస్తున్నారని చేసిన వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసాయి. కేంద్ర మంత్రిగా బండి సంజయ్ ఎందుకు ఇలా మాట్లాడి ఉంటారు అని ఇటు మీడియా అటు పొలిటికల్ సర్కిల్ లో జోరుగా చర్చ జరిగింది.

# రేవంత్ రెడ్డి ఆలోచన ఏంటి?

మొదటిపేజీ తరువాయి..
సూచించారని టాక్. గృహ వినియోగదారులకు 2వందల యూనిట్ల వరకు ఎలాగూ ఉచితంగా అందిస్తున్నాం కాబట్టి మిగతా సెక్టార్లతో పాటు కమర్షియల్ విద్యుత్ చార్జీలు కొంత పెంచితే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని అధికారులు సూచించారట. ఇక హైదరాబాద్‌లో విలువైన భూములను అమ్మేద్దామనే మరో ప్రతిపాదనను కూడా తెలంగాణ ప్రభుత్వం ముందుపెట్టారట అధికారులు. తొమ్మిదిన్నరేళ్ల కాలంలో బీఆర్ఎస్ సర్కార్ హైదరాబాద్‌లో సుమారు 15వేల కోట్ల రూపాయల భూములను అమ్మేసిందని హైదరాబాద్, రంగారెడ్డిలో విలువైన ప్రభుత్వ భూములు ఇంకా ఉన్నాయని వాటిలో కొంతమేర అమ్మకాలు జరిపితే ఇప్పటికిప్పుడు సుమారు 10వేల కోట్ల రూపాయలను సమకూర్చుకోవచ్చని అధికారులు ప్రపోజల్స్ పెట్టారని తెలుస్తోంది.

### ఎల్ఆర్ఎస్‌పై ఇప్పటికే కసరత్తు

భూములను అమ్మకపోతే కనీసం ఆర్బీఐకి తాకట్టు పెట్టడం ద్వారా కూడా రుణం పొందవచ్చని ప్రతిపాదించారట. మరోవైపు ఎల్ఆర్ఎస్‌పై ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టగా గతంలో నిర్ణయించిన చార్జీల కంటే కాస్త పెంచేద్దామని అధికారులు సూచించారని సమాచారం. ఇలా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు అధికారులు పలురకాల ప్రతిపాదనలు చేశారని సచివాలయ వర్గాల సమాచారం. ఐతే ఆదాయ పెంపుపై అధికారులు ఇచ్చిన ప్రతిపాదనలపై సీఎం రేవంత్ రెడ్డి పెదవి విరిచారని తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలుదీరి ఏడాది కాకముందే ఇలా హైదరాబాద్‌లో భూములు అమ్మేస్తే బీఆర్ఎస్ సర్కార్‌కు, తమకు తేడా ఏముంటుందని రేవంత్ భావిస్తున్నారట. భూముల రిజిస్ట్రేషన్ విలువ ఎలాగూ పెంచుతున్నాం. మళ్లీ ఎల్ఆర్ఎస్ చార్జీలను పెంచడం సరికాదని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారని అంటున్నారు. ఇప్పటికే ఎక్సైజ్ శాఖ ద్వారా భారీగానే ఆదాయం వస్తుండగా మళ్లీ మద్యం ధరలను పెంచితే జనాల నుంచి ఎలాంటి స్పందన వస్తుందోనన్న సందేహాన్ని కూడా వ్యక్తం చేశారట. విద్యుత్ చార్జీలను పెంచితే జనం నుంచి వ్యతిరేకత రావడంతో పాటు పారిశ్రామికవర్గాల నుంచి కూడా ఆందోళనలు వచ్చే ఛాన్స్ ఉందని భావిస్తున్నారట. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిగా అమలు కాకముందే ఇలా ధరలు, చార్జీలు పెంచితే ప్రతిపక్షాలతో పాటు జనాల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని ఆదాయ పెంపు ప్రతిపాదనలను కొన్నాళ్లపాటు పక్కనపెట్టాలని అధికారులకు రేవంత్ చెప్పారని సమాచారం. దీంతో ఆదాయం ఎలా పెంచాలో? అర్థం కాక మల్లగుల్లాలు పడుతున్నారట.

# ఎర్రగొండపాలెం అవినీతిలో మీ అనుచరులకు 100మార్కులు..

- మూడు నెలల్లో తెదేపా ఇన్చార్జి చేసిన అవినీతి ఆధారాలు చూపండి
- రెండవ పులివెందులను కూకటివేళ్ళతో పెకిలించడమా
- ఆర్ అండ్ బి త్రిపురాంతకం రోడ్డు అక్రమదారులపై చర్యలు తీసుకోనందుకా..?
- అసైన్మెంట్ భూముల్లో ప్రైవేటు పాఠశాలలను నిర్మించుకున్న ప్రశ్నించనందుకా..?
- ఇసుక కుంభకోణంలో అరెస్టు వారెంట్లునుఅమలు పరచనందుకా..?
- అసైన్మెంట్ భూములలో అక్రమ లే అవుట్ల పై చర్యలు తీసుకోనందుకా..?
- మండల ప్రజా పరిషత్తు స్థలాల కబ్జాల పై నోరు మెదపనందుకా..?
- చెరువులో నిత్యం మట్టి దొంగల పై నిఘా పెట్టకపోవడమా..?
- వైసీపీ హయాంలో జరిగిన ఆన్లైన్ అక్రమాల పై నిర్ధారించకపోవడమా..?
- రానున్న ఎన్నికలలో 2వ కుప్పంగా ఎర్రగొండపాలెం గెలుపు ఖాయం
- ఒంగోలు పార్లమెంటు తెదేపా ఉపాధ్యక్షులు షేక్ మాబు



**బ్యూరో ఇంచార్జ్(కంచర్ల.నాగేశ్వరావు గౌడ్)- నీలగిరివార్త :**
ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నేటికీ సరిగ్గా నాలుగు నెలలు కూడా పూర్తికాకమునుపే, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖరరావు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టిలో హొదా పెంచుకోవడం కోసం తరచుగా డిబేట్లో, ప్రెస్ మీట్ లలో రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా,ఎప్పుడూ జరగనంత అవినీతి కేవలం ఈ మూడు నెలల్లోనే జరిగింది అంటూ నిత్యం డప్పు కొట్టుకోవడం సరికాదంటూ మంగళవారం ఎర్రగొండ పాలెం తెదేపా కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో తెదేపా సీనియర్ నేత,ముస్లిం మైనార్టీ నాయకులు, ఒంగోలు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు "షేక్ మాబు " ఎర్రగొండపాలెం శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ కు సూటిగా సవాల్ విసిరారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి జగన్ పరిపాలనలో భాగంగా సదరు పాత్రికేయులతో ఎన్నడైన ప్రెస్ మీట్ పెట్టి రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం వంటి పలు అంశాల పై ఎన్నడైనా మాట్లాడిన దాఖలాలు లేవు. అంత దూరం ఎందుకు..? ఎర్రగొండపాలెంలో మీ చుట్టూ ఉన్న కొందరు అవినీతి తిమింగలాల గురించి తెలుసుకోండి. ఒకరు ఏకంగా లాటరీలో టికెట్ కొనుక్కొని పదవి అధిరోహించి ఏకంగా దళితుల అసైన్మెంట్ భూములలో ఏకంగా ప్రైవేటు పాఠశాలలను ఎటువంటి ప్రభుత్వ,పంచాయితీ అనుమతులు లేకుండా అడ్డగోలుగా నిర్మించుకొని ఏడాదికి కోట్లాది రూపా-యలను దోచుకుంటున్నారు. అంతేకాక ఏకంగా ఎర్రగొండపాలెం త్రిపురాంతకం రోడ్ లో ఆర్ అండ్ బి స్థలాన్ని ఏకంగా 30 అడుగులు కబ్జా చేసి నెలవారి అద్దెలు వసూలు చేసుకుంటున్నారు. మరోపక్క ఇసుక కుంభకోణంలో కోట్లాది రూపాయలను దోచుకున్నారు. ఈ ఉదాంతం పై నాటి కలెక్టర్ దినేష్ కుమార్‌నిజనిర్ధారణ తెల్చి ఆపై నిందితులకు అరెస్టు వారెంటు కూడా జారీ చేసినప్పటికీ,అది నేటికీ పోలీస్ స్టేషన్ లో కాగితాలకే పరిమితమైంది. వైసిపి హయాంలో రెవిన్యూలో ఆన్లైన్ అక్రమాలు ఇన్ని అన్ని కావు. ఒక వ్యక్తి పేరు పై ఏకంగా మూడు ఖాతా నెంబర్లతో ఒకే ఎమ్మార్వో తో ఆన్లైన్ చేయించుకోని తద్వారా ప్రైవేటు బ్యాంకులకే టోకరా పెట్టిన వారు మీ బృందం సభ్యులే..ఎర్రగొండపాలెం మండల ప్రజా పరిషత్తు కార్యాలయం స్థలాలను కబ్జా చేసిన నేతలు నేటికీ మీ బృంద సభ్యులే..మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి విడుదలైన బడ్జెట్ లపై జరిగిన పనుల ముడుపుల లొల్లిల పై నిజనిర్ధారణ కమిటీ వేస్తే అందులోనూ బయటపడే దొంగలు మీ బృంద సభ్యులే..వైసిపి హయాంలో జరిగినటువంటి అవుట్ సోర్సింగ్ ,కాంట్రాక్ట్ బేసిక్ నియామక ఉద్యోగాలలో ఎంతెంత డబ్బులు నొక్కేసిన అంశాల పై విచారణ చేపడితే అందులో దొరికే దొంగలు కూడా మీ బృంద సభ్యులే..ఇలా చెప్పుకుంటూ పోతే వైకాపా హయంలో చేపట్టిన చేపలు,రొయ్యలు పెంపకం వ్యాపార లావాదేవీల పై,కట్టిన ప్రతి కట్టడం వెనక లంచాల లొల్లి..మెక్కిన వైనం పై మళ్లీ క్వాలిటీ కంట్రోల్ అధికారులతో పరీక్ష చేయిస్తే అందులో దొరికే దొంగల పేర్లు కూడా మీ బృంద సభ్యులే..పాపం ఎమ్మెల్యేకు ఇదంతా తెలియక కొందరు వైసీపీ అవినీతి తిమింగలాలను పక్కనే కూర్చోబెట్టుకొని,రాష్ట్రమంతా అవినీతి అక్రమాలతో చంద్రబాబు ఏదో చేస్తున్నాడని,ఏదో చేయబోతున్నాడని,ఏదేదో జరిగిపోతుందని ప్రజలను నిత్యం భయంభ్రాంతులకు గురిచేయడం సరికాదు..తమరు నిజాయితీపరులు అయితే మీ ఇంట్లోనే దాక్కున్నటువంటి అవినీతి తిమింగలాల పై ప్రజా క్షేత్రంలోకి వచ్చి,ప్రజా ఓటర్ల అభిప్రాయాలను తెలుసుకోండి...అప్పుడు అన్న అర్థమవుతుంది..అవినీతి,అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ ఎవరు అనేది తెలుస్తుంది.. అంతేకానీ గడిచిన మూడేళ్ల క్రితం ఎర్రగొండపాలెం నియోజకవర్గన్నికీ ఓ నిరుపేద,నమ్మకమైన,క్రమశిక్షణ కలిగిన యువ దళిత నాయకులు గూడూరి ఎరిక్షన్ బాబును స్వయంగా అధిష్టానమే ఎంపిక చేసి పంపితే,ఆయన అంచలంచెలుగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామాల్లో పర్యటించి,తెదేపా బలోపేతంగా నిర్మించడానికి అహర్నిశలు కష్టపడ్డారు. పోటీలో నిలబడ్డారు..స్వల్ప మెజారిటీతో రాష్ట్రంలోనే 2వ పులివెందులుగా ఖ్యాతి గడించిన ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో పూకటి వేర్లతో సహా పెక్కిలించడమే కాకుండా,వాటిని సమూలంగా నాశనం చేసి నేటికీ రాష్ట్రంలోనే 2వ కుప్పంగా తయారు చేస్తున్నారు ఎరిక్షన్ బాబు..ఇప్పటికైనా చంద్రబాబు పైన,ఎర్రగొండపాలెం ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు పైన ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ,మీయొక్క అవినీతి తిమింగలాలు ఇచ్చేటువంటి స్కిట్ చదివి ప్రెస్ మీట్ లలో మీకున్నటువంటి కనీస విలువ కూడా పోగొట్టుకోవద్దు అంటూ "షేక్ మాబు "ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా రానున్న 2029 ఎర్రగొండపాలెం శాసనసభ ఎన్నికల్లో రెండవ పులివెందులకు పూర్తిగా సమాధి చేసి రెండవ కుప్పంగా ఎర్రగొండపాలెంను తీర్చిదిద్దడం ఎరిక్షన్ బాబు నాయకత్వంలోనే సాధ్యమంటూ ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
గురువారం
24-10-2024




# బంధం భావి చెంచు గిరిజన గ్రామంలో సీజనల్  డిసి జెస్ అవగాహన కార్యక్రమం





పెద్ద దోర్నాల  నీలగిరి వార్త అక్టోబర్ 23.

పెద్ద దోర్నాల  మండలం  కొర్రపోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బంధం భావి గిరిజన గ్రామంలో సీజనల్, డిసీజెస్ అవగాహన కార్యక్రమం సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ బాబు ఆధ్వర్యంలోబుధవారం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ బాబు, సూపర్వైజర్ కందుల. ఇజ్రాయేలు మాట్లాడుతూ ఇటీవల వర్షాలు కురుస్తున్న కారణంగా మలేరియా, చి కున్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు, వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా  ఉంచుకోవాలని చెంచు గిరిజనులకు తెలియజేశారు. నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలని సూచించారు. ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించామన్నారు. బ్లడ్ స్మీయర్స్, సేకరించామన్నారు. పారాసెట్మాల్ మాత్రలను, ఇంటింటికి పంపిణీ చేశామన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని  చెంచు గిరిజనులకు తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం. బేగం,ఆశలు లక్ష్మీదేవి, మరియమ్మ, చిన్ని బాయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ ఆర్ భూమి గురించి కలెక్టర్‌కి దరఖాస్తు

ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతి నిది

జీలుగు మిల్లి  మండలం పి.అంకంపాలెం పి. నారాయణ పురం రెవెన్యూ గ్రామాల్లో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కోసం కింద భూమికొనుగోలు చేసారు నిర్వాసి తులకు ఇవ్వగా మిగిలిన మిగులు భూమి  ఎవరి అధీనంలో ఉంది ఎవరు ఎవరికి కౌలుకు ఇచ్చారు అనేదానిపై  మరియు మిగులు భూమి ప్రభుత్వ  ఆధీనంలో ఉండవలసిన భూమి దళారుల చేతుల్లో ఎందుకు ఉంది ఎన్ని కోట్ల రూపాయలు చేతులు మారాయి అనే విషయాలపై పూర్తి సమాచారం తో జిల్లా కలెక్టర్ మరియు %=ఢ=% కమిషనర్ వారికి పోలవరం శాసన సభ్యులు మరియు అసైన్ మెంట్ కమిటీ ఛైర్మెన్ చిర్రి బాల రాజు కి ముఖ్యమంత్రి  నారా చంద్రబాబు నాయుడు కి జాతీయ %ర్% కమిషన్ న్యూ ఢిల్లీ వారికి కేంద్ర జలవనరుల శాఖ మంత్రికి గౌరవ  సుప్రీం కోర్టు వారికి పూర్తి ఆధారాలతో పిర్యాదు అందజేయబోతున్న దళిత సంక్షేమ సంఘం.ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి

# చిన్న గుడిపాడు, పెద్ద బొమ్మలాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం.





పెద్ద దోర్నాల  నీలగిరి వార్త అక్టోబర్ 23.

పెద్దదోర్నాల మండలం లోని చిన్నగుడిపాడు, పెద్ద బొమ్మలాపురం గ్రామాలలో  వ్యవసాయ శాఖ అధికారి జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ద్రవ జీవామృతం తయారు చేపించడం జరిగిందన్నారు. ఈ ద్రవ జీవామృతము పైరుకు ఎరువుగా ఉపయోగపడుతుందన్నారు. మరియు పై పాటుగా పంటపై పిచ్చికా రీ  చేయవచ్చు అన్నారు. ఇది రసాయన ఎరువులకు బదులుగా వాడుకోవచ్చుఅని రైతులకు తెలియజేశారు. రబీ 2024 కు సంబంధించిన ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం గురించి వివరించడం జరిగింది.ప్రధానంగా రబీ కాలంలో 6 పంటలకు రైతులు బీమా చేసుకోవచ్చున్నారు.శనగ,మినుము,జొన్న, మిరప.,మొక్కజొన్న, వరి, ఈ పంటలకు బీమా చేసుకోవచ్చు అని తెలిపారు.అన్ని పంటలకు15-12-2024 ఆఖరి తేదీ,కావున రైతులందరూ తప్పనిసరిగా ఈ పథకము ఉపయోగించుకోవాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి  కర్ర. రాములు మాట్లాడుతూ చిన్న గుడిపాడు, పెద్ద బొమ్మలాపురం గ్రామం రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించి,వేప గింజల కషాయము, మేటరైజియం కలిపి వాడడం  వలన,మొదటి  దశలో  ఉన్నటువంటి  కుచ్చు  ముడతను  తగ్గించవచ్చని రైతులకుతెలియజేశారు.మరియు జిగురు అట్టలు  పెట్టమని రైతులకు సూచించారు. ఎం ఐ.ఏ.ఓ.వెంకటేశ్వర్లు, వి.హెచ్. ఎ. నీలా నాయక్, వి.ఏ.ఏ. హరిజన నాయక్, ఏ.పీ సీ. ఎన్. ఎఫ్. సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన  సబ్ కలెక్టర్



పెద్ద దోర్నాల  నీలగిరి వార్త అక్టోబర్ 23.

పెద్ద  దోర్నాల  మండల తాసిల్దార్ కార్యాలయాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ బుధవారము ఆకస్మిక తనిఖీ చేశారు. డివిజన్లో ఉన్న అన్ని తాసిల్దార్ కార్యాలయాలను తనిఖీ చేసి బెస్ట్ అవార్డు ఇచ్చే భాగంలో తాసిల్దార్ కార్యాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. మరియు దోర్నాలు1,రైతు భరోసా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద దోర్నాల తాసిల్దార్ శాంతి, సర్వేర్ సురేష తదితరులు ఉన్నారు.

# రామన్నపేటలో టెన్షన్.. టెన్షన్.. భారీగా పోలీస్ బందోబస్తు

**అదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి ప్రజాభిప్రాయ సేకరణ అల్ల కల్లోలం**

**అఖిలపక్షం నేతల వ్యతిరేకత**

**భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు**

**ఎట్టి పరిస్థితుల్లో ఫ్యాక్టరీకి అనుమతులు ఇవ్వద్దని డిమాండ్**



బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రామన్నపేట లో ఏర్పాటు చేయనున్న అదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు.ఈ నేపథ్యంలో రామన్నపేటలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు కంపెనీ ఏర్పాటును అఖిలపక్షం నేతలు వ్యతిరేకిస్తున్నారు.రామన్నపేటలో అంబుజా సిమెంట్స్ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకుంటున్నారు. చిట్యాల వద్ద మాజీ ఎమ్మెల్యే లింగయ్య అరెస్ట్. పోలీసులతో లింగయ్య వాగ్వివాదం జరిగింది. ఈ క్రమంలో పోలీసు వాహనంలో లింగయ్యను స్టేషన్ కు తరలించినట్టు తెలుస్తోంది. ఇక, ప్రజాభిప్రాయ సేకరణ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అభిప్రాయ సేకరణ చేస్తున్న ప్రాంతానికి భారీగా చేరుకుంటున్న పరిస్థితి నెలకొంది. అఖిలపక్ష నేతలు ఈ సందర్భంగా పోలీసులు స్థాని కేతరులను అడ్డుకుని వెనక్కి పంపిస్తున్నారు.అభిప్రా యసేక రణను జరగనివ్వమని అఖిలపక్ష నేతలు చెబుతున్నారు. మరో వైపు స్థానికులు కూడా అంబుజా గోబ్యాక్ అంటూ నినా దాలు చేస్తున్నారు. రామన్నపేట పట్టణ కేంద్రంలో అదానీ అం బుజా సిమెంట్ పరిశ్రమకు అనుమతి ఇవ్వద్దని పలు గ్రామాల ప్రజలు, స్థానిక రాజకీయ నాయకులు కలక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ పరిశ్రమ ఏర్పాటు చేయడం వల్ల కాలుష్య సమస్య తలెత్తి ప్రజా ఆరోగ్యాలు దెబ్బ తినడంతో పాటు పచ్చటి పంటపొలాలు నాశనం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు చేస్తామని మండల పరిధిలోని కొమ్మాయి గూడెంలో సుమారు 350 ఎకరాలను కొనుగోలు చేసి అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి ఏర్పాటుకు ఈనెల 23న ప్రజాభిప్రాయ సేకరణకు  నోటిఫికేషన్ జారీ చేశారని ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లో ఫ్యాక్టరీకి అనుమతులు ఇవ్వకూడదని డిమాండ్ చేశారు.

# ఉద్యోగుల ఐక్యతను చాటుదాం!

**- సమారాధనతో ఆదర్శంగా నిలుద్దాం!!**

**- 3న సకల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం**

**- విజయవంతం చేయాలని జెఏసి నాయకుల పిలుపు**



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 23:

నవంబర్ 3వ తేదీన ఖమ్మంలో జరపతలపెట్టిన సకల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిజిఇ జెఏసి నాయకులు, ఆహ్వాన కమిటీ నాయకులు కోరారు. బుధవారం టి ఎన్ జి ఓస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సకల ఉద్యోగుల సమారాధన వనసమారాధనకు సంబందించిన గోడపత్రిక,కరపత్రిలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ సకల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం ప్రధాన్యత వివరించారు. సకల ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించే సకల ఉద్యోగుల సమ్మేళనంలో ప్రస్తుతం జరుగుతున్న కుల, మత వనబోజనాలకు అతీతంగా కుల, మత, ఉన్నత, కింద స్థాయి ఉద్యోగులనే తారతమ్యం లేకుండా ఐక్యంగా కలిసి మెలిసి జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమం ఇతర సంఘాల వారికి ఆదర్శంగా నిలవాలని, ఉద్యోగ సంఘాల ఐక్యతను చాటాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు ఈకార్యక్రమాలతో పాటుగా రాష్ట్ర స్థాయిలో పేరున్న కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ విభాగాల్లో పలురకాల క్రీడా పోటీలు మహిళలు, పురుషులకు విడివిడిగా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి జిల్లాల నుండి జె ఏ సి నాయకులు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమానికి సుమారు15 వేల మంది హాజరావుతారని అంచనా వేస్తున్నామని జెఏసిలో భాగస్వామ్యం కలిగిన రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో ఉన్న టీఎన్జీవోస్, టి జి ఓస్ సం ఘాల నాయకులతో పాటు వివిధ ఉపాధ్యాయ, సెర్ప్, కాం ట్రాక్టు, రిటైర్డ్, ఉద్యోగ సంఘాల నాయకులు, భాద్యులు ఈ కార్యక్రమానికి హాజరావుతున్నారని వివరించారు. ఆఫీస్ సభార్డినేట్ నుండి గెజిటెడ్, ఉన్నతాధికారుల వరకు సమారాధనలో పాల్గొనేలా అవసరమైన ఏర్పాట్లు చేసామని పేర్కొన్నారు. .

**ప్రతి ఉద్యోగికి సమాచారం చేరాలి**

జిల్లాలో ప్రతీ ఒక్కరికీ సమాచారం చేరేలా తగిన ఏర్పాట్లు చేసామని తెలిపారు. ఇందుకు గానూ ప్రతీ మండలం, గ్రామ స్థాయి వరకు గోడపత్రికలు, కరపత్రాలు చేరేలా చర్యలు తీసుకున్నట్టు వివరించారు.

**కార్యక్రమ నిర్వహణకు ఇంచార్జీల నియామకం**

సమారాధన జరిగే ప్రదేశంలో  ఎక్కడా లోపం జరగకుండా ఉండేలా అన్ని విభాగాలకు ఇంచార్జీలు నియమించిన్నట్టు చెప్పారు. అతిదుల స్వాగతం, పార్కింగ్, భోజనాలు, అతిధులకు వసతి, సంస్కృతిక విభాగం ఏర్పాట్లు, అతిదుల సన్మానం వంటి భోజనాల్లో శాఖహారం, నాన్ వెజ్, పూజ వంటి 20రకాల విభాగాలకు ప్రత్యేకంగా ఒక్కోదానికి నలుగురేసి ఇంచార్జీలను నియమించినట్టు అయన వివరించారు.

**మంత్రుల రాక**

సకల ఉద్యోగుల ఆధ్వర్యంలో జరిగే వనసమారాధనకు వచ్చి ఉద్యోగ కుటుంబాలను ఆశీర్వదించేందుకు గాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, ఉమ్మడి జిల్లా కార్పొరేషన్ చైర్మన్‌లు, హాజరావుతున్నారని వివరించారు. అలాగే జిల్లా ఉన్నతాధికారులైన కలెక్టర్ ముజామ్ముల్ ఖాన్ గారు, కమీషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్, జిల్లా డివిజన్, మండల స్థాయి అధికారులు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జె ఏ సి  నాయకులు టి ఎన్ జి ఓస్ నాయకులు కొణిదెన శ్రీనివాస్,టి జి ఓస్ నాయకులు కస్తాల సత్యనారాయణ, రెవెన్యూ అసోసియెషన్ అధ్యక్షులు సునీల్ రెడ్డి, జమ్మి ఎస్ జయపాల్, గుంటుపల్లి శ్రీనివాస్, ఎం వేలాద్రి, ప్రముఖులు వైద్యులు డాక్టర్ బాబురత్నాకర్, జె ఏ సి రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు , వై వెంకటేశ్వరరావు,  నాగేశ్వర రావు, కె కృష్ణారావు, విజయ్, వాసిరెడ్డి,  శ్రీనివాసరావు, కొప్పిసెట్టి సురేష్, నాగమల్లేశ్వరరావు, పమ్మి వెంకటేశ్వర రావు, వీరాస్వామి, నాగేశ్వరావు,జి యాదగిరి,  మల్లెల రవీంద్రబాబు, ఎం రాజేష్, కొమరగిరి దుర్గాప్రసాద్, చందాకాని రమణ యాదవ్ , ఆంజనేయులు, శ్రీధర్ సింగ్, బుసా చంద్ర శేఖర్,  గంగవరపు బాలకృష్ణ, వల్లపు వెంకన్న, ఎర్రా రమేష్, పి ఎం వీరన్న, బి అవినాష్, జె శ్రీను, సి హెచ్ కృష్ణ, కొప్పుల దిలీప్, రుక్మారావు, గుర్రం శ్రీనివాసరావు  ఏలూరి కొనార్, తాళ్లూరి శ్రీకాంత్, సగ్గుర్తి ప్రకాష్, జంగం లక్ష్మణరావు, పెద్దినేని రాధాకృష్ణ, రవిచంద్ర, సత్యనారాయణ, బిక్కునాయక్, వెంకటేశ్వర్లు, వేణు, లలిత కుమారి, వీణా కుమారి, మన్మధరావు, ముఖీద్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు నిశ్చింతగా విధులు నిర్వహించండి

**చిన్నారులను క్రచే కేంద్రంలో వదిలేయండి**

**పిల్లలు ఆహ్లాదంగా గడిపేందుకు అన్ని చర్యలు**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



చిన్నారి రిషితను కలెక్టర్ ఎత్తుకున్నారు.

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్23:

జిల్లా కలెక్టరేట్ లోని ఉద్యోగులు తమ పిల్లల్ని అప్పగించి విధులు నిశ్చింతగా, సమర్ధవంతంగా నిర్వహించే విధంగా క్రచే సెంటర్ లో పిల్లల సంరక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, జిల్లా కలెక్టరేట్ లోని క్రచే సెంటర్, ఫీడింగ్ రూం, ఉద్యోగుల భోజన గదులను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు క్రచే సెంటర్ లో ఆహ్లాదంగా గడిపేందుకు వీలుగా అవసరమైన ఆట వస్తువులు, క్రచే సెంటర్ కు అవసరమైన సామగ్రి ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్రచే సెంటర్ లో పిల్లల సౌకర్యార్థం ఏసీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రచే కేంద్రంలో చిన్న పిల్లల సంరక్షణకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులు విధుల నిర్వహణకు ఇబ్బంది కలగకుండా వారి చిన్న పిల్లలను కార్యాలయమునకు రాగానే సంరక్షణ కేంద్రం క్రచేలో సంరక్షకులకు అప్పగించి నిశ్చింతగా తమ విధులను సమర్ధవంతంగా ముగించుకొని, ఇంటికి వెళ్లెటప్పుడు తిరిగి తీసుకొని వెళ్లవచ్చని అన్నారు. క్రచే కేంద్రంలో పిల్లల ఆట వస్తువులు, వారి సంరక్షణకు సిబ్బందిని కేటాయించినట్లు ఆయన అన్నారు. క్రచే సిబ్బందిని రోజువారి ఎంత మంది పిల్లలు ఉంటున్నది, అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా క్రచే సెంటర్ లో ఉన్న చిన్నారి రిషితను కలెక్టర్ ఎత్తుకున్నారు. ప్రజావాణికి సమస్యలు తెలిపేందుకు వచ్చే ప్రజలకు తెలిసే విధంగా, వారి సమస్యలు తెలిపేంత వరకు వారి పిల్లలను కూడా క్రచే సెంటర్ లో చూడాలని అన్నారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేయు ఫీడింగ్ రూంను పరిశీలించి సూచనలు చేసారు. అవసరమైన ఫర్నిచర్, ఫీడింగ్ రూమ్ లో కలర్ టైల్స్ ఆకర్షణీయంగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలని, డైనింగ్ టేబుల్, చైర్స్, సోఫా, ఏ.సి. ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, లోపలికి మహిళలు వచ్చేందుకు యాక్సెస్ కార్డులు రూపొందించాలని సూచించారు. ఉద్యోగుల భోజన గదిని పరిశీలించి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారా లేదా అని, భోజన గదిని పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టరేట్ క్లీనింగ్ సిబ్బందిని ఆదేశించారు.ఈ తనిఖీల్లో కలెక్టరేట్ ఏవో అరుణ, పీఆర్ డిఇ మహేష్ బాబు, ఏఇ చిరంజీవి,  క్రచే కేంద్ర ఇంచార్జి రాణీ, ఆయా, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# విద్యార్థిని చితక బాదిన ఉపాధ్యాయుడు

ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతినిది

విద్యార్థులు  బాల్యంలోనే నరకంచూడాల్సినపరిస్థితినేటి విద్యా వ్యవస్థలో ఏర్పడింది. విద్యా హక్కు చట్టం అమల్లోకి14 సం వత్సరాల ఆరు నెలలు దాటినా మానసిక, శారీరిక వైకల్యాలు కలిగిన విద్యార్థుల భవిష్యత్తు, శారీరక, మానసిక వికాసం  సైతం కీచక ఉపాధ్యాయుల చేతులలో బుగ్గి పాలు కావాల్సిందే అన్న చందంగా  ఏలూరు జిల్లా, టి నరసాపురం మం డలం, వెలగపాడు గ్రామపంచాయతీలోని వీరభద్రవరం ఎం పి యు పి స్కూల్ లోని బాలుడిని ఇష్టానుసారంగా ఓ కీచక ఉపాధ్యాయుడు చితకబాదినట్లు తెలుస్తోంది. ఈ విషయం బయట ప్రపంచానికి తెలియకుండా కూటమి ప్రభుత్వంలోని ఓ నాయకుడు వద్ద రాజీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.  ఈ విషయంపై టి నరసాపురం మండల విద్యాశాఖ అధికారి టి రామమూర్తిని వివరణ కోరెందుకు ప్రయత్నించగా ఆయన స్పందించలేదు.

# హయత్ నగర్ ఠాణాలో ఉచిత వైద్య శిబిరం






హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 23):

మంచి అలవాట్లతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని హయత్ నగర్ ఠాణా హౌస్ అధికారి పల్స నాగరాజు గౌడ్ అన్నారు. హయత్ నగర్ ఠాణా అవరణ లో వివేరా ఆసుపత్రి అధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్ని ఆయన మాట్లాడుతూ ..మారుతున్న ఆహారపు అలవాట్లు, శారీరక వ్యాయామం లేక అనారోగ్యం పాలు అవుతున్నారని నాగరాజు గౌడ్ తెలిపారు.. ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన వైద్యులు, సిబ్బంది పాల్గొన్ని ఠాణా సిబ్బందికి గుండె సంబంధిత పరీక్షలు, రక్త, బీపీ, షుగరు వంటి పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ నాగరాజు గౌడ్ ఆసుపత్రి యాజమాన్యాని, సిబ్బందిని అభినందించారు.

# ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహణకు పక్క చర్యలు

### బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్23:
సమగ్ర కులాల స్థితిగతులు తెలుసు కునేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాల నిర్వహణకు పక్కా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. బుధవారం రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమీషనర్ బాల మాయదేవితో కలిసి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర కులాల స్థితిగతుల సర్వేపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో చేపట్టిన సమీక్షకు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసి కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ సమగ్ర కులాల సామాజిక, ఆర్థిక, రాజకీయ విశ్లేషణ జరపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సమగ్ర కులాల సర్వే చేపట్టిందని అన్నారు. కులగణన కేంద్రం పరిధిలో ఉందని తెలిపారు. బీసీలే కాకుండా మైనారిటీ, ఎస్సి, ఎస్టి మొదలగు అన్ని కులాల సమగ్ర వివరాలకు సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. ఉమ్మడి జిల్లాల వారీగా కమిషన్ పర్యటించి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం కమీషన్ పర్యటనకు సంబంధించిన వివరాలు విస్తృతంగా ప్రచారం కల్పించాలని , కమీషన్ పర్యటించే ప్రాంతం, ప్రజాభిప్రాయ సేకరణ ఎక్కడ జరుగుతుందనే వివరాలు, ఉమ్మడి జిల్లా పరిధిలోని ఏ జిల్లా ప్రజలు ఏ సమయంలో రావాలనే విషయమై షెడ్యూల్ నిర్ధారించి ఆ వివరాలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. హైదరాబాద్ లోని బీసీ కమీషన్ కార్యాలయానికి అనేక వర్గాలు వచ్చి తమ అభిప్రాయాలను అందిస్తున్నారని, అదే విధంగా జిల్లాల్లో ఏ కులం, వర్గాల వారి ఆర్థిక సామాజిక పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో అనుభవాల ప్రకారం జిల్లాల బిసి సంక్షేమ అధికారులు, ఒక నివేదికను కమీషన్ కు అందించాలని అన్నారు. సంచార జాతులు నివసించే ప్రాంతాలలో కూడా ప్రజాభిప్రాయ సేకరణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ వివరణపై జిల్లాలోని ప్రజా ప్రతినిధులకు ముందస్తుగా సమాచారం అందించాలని, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు స్టేజిపై కూర్చునే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. డిసెంబర్ 9 లోపు సంపూర్ణ సమాచారం సేకరించాల్సి ఉంటుందని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రూపొందించు కోవాలని అన్నారు. జూమ్ కాన్ఫరెన్స్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి నవంబర్ 5న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా బిసి సంక్షేమ అధికారి జ్యోతి, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తక్షణమే రద్దు చేయాలి

### ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బీసీలకు అన్యాయం
### 5% లేనివాళ్లు 10% ఎట్లా అమలు చేస్తారులి
### తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్

భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్:
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్లో బుధ వారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం మొన్న విడుదల చేసిన ఉపాధ్యాయ ఉద్యోగములలో బీసీలకు చాలా అన్యాయం జరిగింది .నిరుద్యోగులు బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులు ముఖ్యంగా బిసి విద్యార్థి విద్యార్థినీలు కష్టపడి లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకొని పోటీ పరీక్షలు రాసి ఉద్యోగం వస్తుందని సంతోషంగా ఉన్న తరుణంలో ఈ డబ్ల్యూ ఎస్ మూలంగా ఉద్యోగాలు పోగొట్టుకోవడం జరిగింది వాటి వివరాలు ఇలా ఒక జిల్లాలో 6వ ర్యాంకు వచ్చిన బి.సి(డి) అబ్బాయికి స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రంలో ఉద్యోగం రాలేదు కానీ 42వ ర్యాంకు వచ్చిన ఓసి అబ్బాయికి ఉద్యోగం వచ్చింది, మరొక జిల్లాలో 61 ర్యాంకు వచ్చిన ఎస్సీ అమ్మాయికి ఉద్యోగం రాలేదు 452 వచ్చిన ఓసి అమ్మాయికి ఉద్యోగం వచ్చింది ,మరో జిల్లాలో 70 వ ర్యాంకు వచ్చిన అమ్మాయికి ఉద్యోగం రాలేదు 10వ ర్యాంకు వచ్చిన ఓసి అమ్మాయికి ఉద్యోగం వచ్చింది. 70 ర్యాంకు వచ్చిన బీసీ(డీ) అబ్బాయికి జాబ్ రాలేదు కానీ 385 ర్యాంకు వచ్చిన ఓసి అబ్బాయికి ఉద్యోగం వచ్చింది,33 జిల్లాలలో ఇదే పరిస్థితి ఉంది. తెలంగాణ ప్రభుత్వం 11 వేయిల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయగా ఈ డబ్ల్యూ ఎస్ 10 శాతం రిజర్వేషన్ వల్ల బిసి ,ఎస్సి ,ఎస్టి బిడ్డలకు ముఖ్యంగా బీసీ బిడ్డలకు రావలసిన 1100 ఉద్యోగాలు రాకుండా పోయాయి ఓసి సామాజిక వర్గానికి చెందిన రావడం జరిగింది. 2 శాతం ఉన్న వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించి ఉద్యోగాలు భర్తీ చేయాలి ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ వల్ల అగ్రకులాల పిల్లలకు ఎక్కువ ఉద్యోగాలు కట్టబెట్టడం జరిగింది ప్రపంచ వ్యాప్తంగా ఇలాంటి రిజర్వేషన్లు ఎక్కడా లేవు ఏ దేశ రాజ్యాంగమైన అనుమతిస్తుందా తరాల నుండి దోపిడికి గురైన కులాలకు సామాజికంగా వివక్షలకు గురవుతూ నిజానికి ఎస్సీ ఎస్టీ బీసీలు ఫలాలు అందుకుంటున్న సమయంలో కష్టపడి చదువుతూ ఉద్యోగాలు పొందుతారని తల్లిదండ్రులు సంతోషించారు కానీ ఈ.డబ్ల్యూ. ఎస్ రిజర్వేషన్ తీసుకువచ్చిన బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని సవరించి ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చింది. బీసీ బిడ్డల నోట్లో మట్టి కొట్టింది ఉపకార వేతనాలు పొందాలంటే ఎస్సీల కు రెండు లక్షల ఆదాయ సర్టిఫికెట్ అవసరం బీసీలకు 3 లక్షలకు ఆదాయ సర్టిఫికెట్ ఉండాలి కానీ అగ్రవర్ణాల కులాలకు మాత్రం ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్స్ 8 లక్షలకు ఆదాయం వరకు అనుమతించడం చాలా బాధాకరం ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు తక్షణమే తొలగించి ఎస్సీ ఎస్టీ బీసీ బిడ్డలకు న్యాయం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తామని తెలిపారు.



# ఓపెన్ హౌస్ కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన: ఎస్ఐ

నాంపల్లి నీలగిరి వార్త అక్టోబర్ 23:



పోలీసుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు ఆద్వర్యంలో స్థానిక గాంధీజీ పాఠశాల విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారుడు పేపర్ పై వ్రాత పూర్వకంగా రాసిచ్చిన ఫిర్యాదును స్వీకరించి,ఫిర్యాదులోని విషయాన్ని బట్టి కేసు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. స్టేషన్ పరిధిలోని రిసెప్షన్, లాకప్పు సెల్ ,కేసుల నమోదు వివరాల పట్టిక ,స్టేషన్ పరిధి మండలంలోని వివిధ రూట్ల వివరాలను కేసుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆన్నారు. మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది , పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి ,
ప్రతి విద్యార్థి ప్రణాళికతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని జడ్పీ సీఈవో ప్రేమ్ కిరణ్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. బుధవారం స్థానిక కొండమల్లేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎన్ ఎం ఎం ఎస్ కు (జాతీయ ఉపకార వేతనాలకు) సన్నద్ధమవుతున్న 54 మంది విద్యార్థులకు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందజేశారు. ఆయన వెంట ఎంపీడీవో బాలరాజు రెడ్డి ఎంఈఓ రమావత్ నాగేశ్వరరావు, ఎన్ ఎం ఎం ఎస్ ఇన్చార్జి సైదా నాయక్, కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, సువర్ణ, జనార్దన్ రెడ్డి, బాలాజీ, నాగార్జున, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎంహెచ్ కాలనీలో దొంగతనం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని పీఎంహెచ్ కాలనీలో నివసించే అర్నె యోగేష్ అనే వ్యక్తి అతని కుటుంబంతో సహా తేదీ 21-10-2024 నాడు ఉదయం 9:30 సమయంలో ఇంటికి తాళం వేసి, వరంగల్ వెళ్ళినారు.. నిన్న తేది 22-10-2024 నాటి సాయంత్రం 6:30 గంటలకు వారికి తెలిసిన బంధువుల ద్వారా, వారింటి తలుపులు తెరిచి ఉన్నాయని తెలియగా, వారు రాత్రికి వచ్చి చూసుకునేసరికి, ఇంటి యొక్క తాళాలు పగలగొట్టబడి ఉండగా, అట్టి విషయాన్ని ఈరోజు ఉదయం సమయంలో పోలీసు వారికి తెలియజేసి, ఇంటిలో ఉన్న దాదాపు 37 తులాల బంగారు ఆభరణాలు మరియు కొంత నగదు దొంగతనం కాబడినాయని దరఖాస్తు ఇవ్వగా, కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సంఘటన స్థలానికి కామారెడ్డి ఎస్డిపిఓ నాగేశ్వరరావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , సిసిఎస్ సిబ్బంది, కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది వచ్చి పరిశీలన చేసి, చుట్టుపక్కల ఉన్న సీసీటీవీ కెమెరాలు మరియు పాత నేరస్తుల గురించి మూడు బృందాలుగా విడిపోయి నేరస్తుని పట్టుకోవడం కోసం ప్రయత్నాలు చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రజలకు ముఖ్య విన్నపం ఏమనగా, ఎట్టి పరిస్థితుల్లో కూడా ఇంటికి వేసిన తాళము మరియు గేటుకు వేసిన తాళము బయటకు కనపడే విధంగా కాకుండా, కనబడకుండావేరొక సైడు వేయవలసిందిగా మరియు విలువైన ఆభరణాలు, నగదును లాకర్లలో భద్రపరుచుకోవాల్సిందిగా కోరడం జరుగుతుంది.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ



జహీరాబాద్ నీలగిరి వార్త 23:
జహీరాబాద్ మండలంలోని ఆనేగుంట గ్రామంలో గతంలో (పి ఎం జి ఎస్ వై) కింద నాలుగు కోట్ల ముప్పై ఒక లక్షల రూపాయల రోడ్డు ను గతంలో 30.01.2022 నాడు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, జహీరాబాద్ శాసన సభ్యులు మానిక్ రావు చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో బీటీ రోడ్డు వర్క్ చేసి గ్రామ ప్రధాన వీధి సిసి రోడ్లను చేయలేదు. నెల రోజుల క్రిందట కిందట ఎమ్మెల్యే గ్రామంలోని ప్రధాన రోడ్డు పెండింగ్లో ఉన్న పని ఇన్ని రోజులుగా ఎందుకు చేయలేదని జిల్లా కలెక్టర్ ఆఫీసులో మంత్రిదామోదర రాజా నర్సింహ సమక్షంలో దిశా సమావేశం లో ఎమ్మెల్యే మానిక్ రావు ప్రశ్నించి ఇట్టి పనిని ఇన్ని రోజులుగా చేయడం లేదని అధికారులను ప్రశ్నించడంతో వెంటనే పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరడంతో అధికారులు ఈ రోజు పనులు ప్రారంభించినందుకు అనేగుంట గ్రామస్తుల తరపున స్థానిక ఎమ్మెల్యే శ్రీ కొనింటి మాణిక్ రావు కు తట్టు నారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయత్ రాజ్ ఏ ఈ నవీన్ కుమార్, మాజీ సర్పంచులు హన్మన్న, జగదీష్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గొల్ల జగన్నాథం, నాగంకెరీ కిష్టయ్య, కోమారి కిష్టయ్య, గొల్ల నర్సిములు, వడ్ల రఘుపతి, స్వామిదాస్, లక్మయ్య, చెంద్రయ్య, రాములు పాల్గొన్నారు.

# జహీరాబాద్ బంద్....



జహీరాబాద్ నీలగిరి వార్త 23:
హిందూ దేవాలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసం ఘటనలు నిరసిస్తూ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో హిందూ సంఘాలు ఆధ్వర్యంలో బంద్ చేపట్టారు. ధార్మిక సంఘాల పిలుపుతో పట్టణంలో వాణిజ్య, వ్యాపార సంస్థలు పూర్తిగా మూతపడ్డాయి. దుకాణదారులు, వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాల మూసివేసి బంద్ లో పాల్గొన్నారు. బంద్ సందర్భంగా భవాని మందిర్ ఆలయం నుంచి ప్రధాన రహదారి మీదుగా హిందూ సంఘాల నాయకులు భారీ ర్యాలీ చేపట్టారు. ఆలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసానికి పాల్పడే విద్రోహులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. జహీరాబాద్ బంద్ పిలుపు నేపథ్యంలో పట్టణంతో పాటు డివిజన్ లోని ధార్మిక సంఘాల నాయకులు, యువకులు ర్యాలీలో భారీగా పాల్గొన్నారు. అనంతరం జహీరాబాద్ ఆర్డీఓ కార్యాలయానికి చేరుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే, అధికారులదే, ఇలాంటి ఘటనలు తిరిగి జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.





# మహాత్మా గాంధీ శాంతి పురస్కారం అందుకున్న డాక్టర్ కోడి శ్రీనివాసులు

### అవార్డు గ్రహీతను అభినందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 23:
గాంధీజీ ఫౌండేషన్ స్థాపించి గత పది సంవత్సరాలుగా సామాజిక సేవా రంగంలో ముందుంటూ నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తున్న నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రానికి చెందిన గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులును గుర్తించి తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ వారు మంగళవారం హైదరాబాదులో తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియం నందు మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు- 2024ను తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, రిటైర్డ్ హైకోర్టు జడ్జి చంద్రకుమార్, బీసీ కమిషన్ రాష్ట్ర అధ్యక్షులు గోపిశెట్టి నిరంజన్ గార్ల చేతుల మీదుగా అందించి ఘనంగా సత్కరించారు. అవార్డు తీసుకున్న డాక్టర్ కోడి శ్రీనివాసులును మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన నివాసంలో సన్మానించారు.భవిష్యత్తులో గాంధీజీ ఫౌండేషన్ ద్వారా పేదలకు మరెన్నో సేవలు ముందుకు తీసుకురావాలని దానికి తన పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.తనను అభినందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, స్నేహితులకు, శ్రేయోభిలాషులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిమ్స్లో వెంపటి రంగా బంధువులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్

నీలగిరి వార్తా , అక్టోబర్ 23:



హైదరాబాదు నిమ్స్ ఆస్పత్రి ఐసీయూ నందు చికిత్స పొందుతున్న వెంపటి రంగాను తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత స్వయంగా సందర్శించి ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి వారికి అవసరమైన తదుపరి చికిత్సకు కావలసిన వసతులు ఏర్పాటు చేయడంతో పాటుగా నేటి వరకు ఉన్న బిల్లు 3,50,000 (మూడు లక్షల 50 వేల రూపాయలను) స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ గారి సహకారంతో ఎల్ఓసి ద్వారా ఆసుపత్రి కి జమ చేయించి వారి కుమార్తెను మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి మానసిక స్థైర్యాన్ని కల్పించినారు. ఈ కార్యక్రమంలో వైరా కల్వ సుజాత అభిమాన సంఘ సభ్యులు గ్రంధి ప్రవీణ్, మిట్టపల్లి రాఘవరావు, అనుమోలు భాస్కరరావు, తాడికొండ రాము, మైలవరపు శ్రీనివాసరావు పాల్గొని వెంపటి రంగా కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించినారు.

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర సలహా మండలి సభ్యులుగా సిరిపోతు శ్రీరాములు



దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గంలోకి సలహా మండలిసభ్యులుగా సిరిపోతు శ్రీరాములు దేవరకొండ మునిని ప్రసాద్ మిర్యాలగూడ జడల ప్రభాకర్ మెట్ పల్లి, బూరుగు వెంకటేశ్వర్లు, రామన్నపేట యాదాద్రి , వీరు నలుగురు కొంగరి నారయణ చైర్మన్ అధ్యక్షతన కలిగిన సలహా మండలిలో ఉంటారు. మీ అమూల్యమైన సలహాలు సూచనలు సదా రాష్ట్ర కమిటీ వారికి అందించాలని కోరుకుంటూ మనస్ఫూర్తిగా మీకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాఖీ పౌర్ణమి దసరా విధుల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన దేవరకొండ డిపో

### ఉద్యోగస్తులకు ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు డిప్యూటీ ఆర్ఎం బహుమతులు ప్రధానం



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ డిపోలో రాఖీ పౌర్ణమి, దసరా పండగల సందర్భంగా ప్రతిభావంతంగా విధులు నిర్వహించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపినందుకు గాను ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు బుధవారం డిప్యూటీ ఆర్ఎం( ఆపరేషన్) మాధవి కార్మికులందరికీ బహుమతులు ప్రధానం చేశారు. అదేవిధంగా అట్టి సమయాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు కండక్టర్లకు, డ్రైవర్లకు, సిబ్బందికి నగదు ప్రోత్సాహకాలు అందించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో దీపావళి పండుగ, శుభ ముహూర్తాలు ఉన్న నేపథ్యంలో ఇదే స్ఫూర్తి కొనసాగించి డిపోను ముందు ఉంచాలని సిబ్బందికి సూచిస్తూ.. అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు, ఎంఎఫ్ సునీత, వాహిద్, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలోనే గుండెపోటుతో మృతి చెందిన వృద్ధుడు



నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

ఒక వృద్ధుడు తన స్వగ్రామానికి వెళ్లేందుకు ఆటో ఎక్కి ప్రయాణిస్తున్న సమయంలో గుండె నొప్పితో ఆటోలో కుప్పకూలి మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలో చోటుచేసుకుంది. వివరాలు లోకి వెళితే జూనూతల గ్రామ పంచాయతీ గాసిరాం తండాకు చెందిన మేఘావత్ జాను అనే 70 సంవత్సరాల వృద్ధుడు బుధవారం మధ్యాహ్నం తండా నుంచి కొండమల్లేపల్లికి వచ్చి నాగర్జున సాగర్ వైపునకు వెళ్లేందుకు స్థానిక కొండమల్లెపల్లి చౌరస్తాలో ఆటో ఎక్కాడు. ఆటోలో కొద్ది దూరం ప్రయాణం చేసిన తర్వాత ఒక్కసారిగా జాను ఆటోలోనే కుప్పకూలి మృతి చెందాడు. మృతుని వివరాలు ఆటో డ్రైవర్ మృతుని కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినాడు. ఆటో డ్రైవర్ మృతుని మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించాడు. తర్వాత వారి కుటుంబ సభ్యులు మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువెళ్లారు.

## సీసీఐ రైతులు స్వదినియోగం చేసుకోవాలి

నాంపల్లి నీలగిరి వార్త అక్టోబర్ 23:

మండలంలోని రైతు సోదరులందరికీప్రభుత్వం పత్తి కొనడానికి సిసిఐ సెంటర్లు చండూరు, మర్రిగూడ, చింతపల్లి కొండమల్లేపల్లి పత్తి మిల్లులలో ఏర్పాటు చేయడం జరిగింది. పత్తికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 7421/- నుండి 7521/- పత్తి తేమ శాతము 8% నుండి 12% లోపు ఉండి అమ్ముకోవాలని రైతులు మధ్య దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని తహసిల్దర్ జి. దేవా సింగ్ మండల ఇన్చార్జి ఎఓ పి. మల్లేష్ ఒక ప్రకటనలో తేలిపారు.

## పెండ్లిపాకుల గ్రామపంచాయతీని పరిశీలించిన శిక్షణ ఐఏఎస్ బృందం



నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

కొండమల్లేపల్లి మండలంలోని పెండ్లిపాకల గ్రామంలో బుధవారం శిక్షణ ఐఏఎస్ ల బృందం కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రం, సమబావన సంఘాల సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు ప్రాథమిక పాఠశాలలో అమనవుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యత రుచి ప్రమాణాలపై విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట జడ్పీ సీఈవో ప్రేమ్ కిరణ్ రెడ్డి, ఎంపీడీవో బాలరాజు రెడ్డి, మిషన్ భగీరథ ఏఏ మాల్యాద్రి, గ్రామపంచాయతీ కార్యదర్శి ధన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## 28న సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగారపు పాండు

నీలగిరి వార్త, హుజూర్ నగర్

దేశవ్యాప్తంగా రోజు రోజుకు పెరుగుతున్న అధిక ధరలకు వ్యతిరేకంగా అక్టోబర్ 28వ,తేదీన సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగారపు పాండు పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం తహసిల్దార్‌కి వినతిపత్రం ఇస్తూ సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగారపు పాండు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగు తున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు.పెరిగిన ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు.ప్రభుత్వ ఆహార సంస్థలో మూలుగుతున్న బియ్యం,గోధుమలు తదితర వస్తువులను



పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలని అన్నారు.బ్లాక్ మార్కెట్ లో నిలువ ఉంచిన నిత్యావసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పేద,మధ్యతరగతి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.పేదలకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసి వారికి ఇళ్లు నిర్మించిన తర్వాత పేదల ఇండ్లను కూల్చివేయాలని పాండు సూచించారు. రైతు బంధు,రైతు ఋణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలను పక్కకు పెట్టి ప్రజా ప్రయోజ నాలు, అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల ఋణమాఫీ ఈనెల చివరి వరకు పూర్తి చేయాలని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిరంతరం కష్టజీవుల హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. సిపిఎం పార్టీ గ్రామ స్థాయి నుండి,ఆల్ ఇండియా స్థాయి వరకు మహాసభలు నిర్వహిస్తున్నామని,ఈ మహా సభల సందర్భంగా లోపాలను సవరించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొని పార్టీ విస్తరణపై దృష్టి పెడుతున్నామని అన్నారు.ఈ మహాసభల విజయవంతంకై ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను,పట్టణ కార్యదర్శి సభ్యులు రేపాకుల మురళి,చిన్న వీరమల్లు, జక్కుల వెంకటేశ్వర్లు,నర్సింగ్ లింగమ్మ,ఇందిరాల లక్ష్మి,ఎలక సోమయ్య,పిన్నపురెడ్డి వెంకట రెడ్డి,చందాల భిక్షం,సిద్దిల వెంకటి, ఉపతల గోవిందు,బానోతు వెంకటేష్ నాయక్, అర్జున్ రావు, పంగా వెంకటి,వెంకన్న, శంకర్,తురక వీరయ్య,పంగ కృష్ణ, కొప్పెర లాలయ్య,ముషీం శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 -25 మద్దతు ధర రూ. 7,521

**పత్తి రైతులు పండించిన పత్తి జిన్నింగ్ కేంద్రాలు**
**కొండమల్లేపల్లి మండలంలో (02)**
**గుడిపల్లి మండలంలో (01)**
**చింతపల్లి మండలంలో( 04) ఏర్పాటు**
**సిసిఐ నాణ్యత ప్రమాణాలతో పత్తి కొనుగోలు చేయాలి**
**పత్తి తేమశాతం 8 నుండి 12% లోపు ఉన్న పత్తిని మాత్రమే కొనుగోలు చేయాలి**
**పత్తిని ఆరబెట్టి వ్యవసాయ అధికారుల వద్ద నిర్ధారణ చేసుకోవాలి**
**పేమెంటు ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నెంబర్ 8897281111**
**రైతులు సద్వినియోగం చేసుకోవాలి ఆర్డీవో శ్రీరాములు**



దేవరకొండ నీలగిరి వార్త

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 25 పత్తి మద్దతు ధర 7,521 గా ప్రకటించినట్లు దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు తెలిపారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి మాల్ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఇన్చార్జిలతో కలిసి ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పండించిన పత్తిని కొనుగోలు చేయటం గాను సీసీఐ వారిచే కొండమల్లేపల్లి మండలంలోని రెండు జిన్నింగ్ మిల్లులను మరియు పిఏపల్లి మండలంలోని రెండు జర్నింగ్ మిల్లులను మరియు గుడిపల్లి మండలం నందు ఒకటి చింతపల్లి నందు నాలుగు పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పత్తి కేంద్రంలో నందు సిసిఐ వారు నాణ్యత ప్రమాణాలతో కూడిన అనగా పత్తిలో తేమశాతం 8 శాతం నుండి 12% లోపు ఉన్న పత్తి మాత్రమే కొనుగోలు చేయబడును ఆయన పేర్కొన్నారు. రైతులు పండించిన పత్తిని ఆరబెట్టుకొని ఆయా మండల వ్యవసాయ అధికారులు ఏవో ఏఈఓ ల దగ్గర తేమశాతం నిర్ధారించుకొని మండల పరిధిలోని దగ్గరగా ఉన్న ఏదైనా జిన్నింగ్ మిల్లు నందు ఏర్పాటుచేసిన సిసిఐ కేంద్రంలో నందు విక్రయించగలరని పేర్కొన్నారు. రైతులు తమ తమ పత్తిని దళారుల కు మిల్లర్లకు తక్కువ ధరకు అమ్మకం చేయరాదని ఆయన పేరు తెలిపారు. సిసిఐ కొనుగోలు కేంద్రాల వివరాలు పత్తి అమ్మకం వివరాలు తదుపరి పేమెంట్ ఇతర వివరాలకు వాట్సఅప్ హెల్ప్ లైన్ 88 97281111 కు సంప్రదించి పూర్తి వివరాలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఎం కిరణ్ కుమార్, మాల్ (వెంకటేశ్వర నగర్) వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఎస్ వేణు కుమార్ , కొండమల్లేపల్లి ఇన్చార్జి ఎం శ్రీనివాసరావు, మాల్ ఇన్చార్జి కే కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణానికి 15 కోట్ల రూపాయలు మంజూరు

**ఇదంపల్లి నుండి ఎర్రగుంట్ల పల్లి కి 2 కోట్ల 70 లక్షలు**
**శాఖ వెల్లి నుండి తిమ్మాపురం కు 15 లక్షలు**
**డిండి పీడబ్ల్యూ డి రోడ్డు నుండి వీరన్న గుడానికి 1 కోటి 35 లక్షలు**
**కంబాలపల్లి పీడబ్ల్యూ డి నుండి యలమల మందు కు 90 లక్షలు**
**తక్కళ్ళపల్లి నుండి ఎం. మల్లేపల్లికి 4 కోట్ల 20 లక్షలు**
**నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖకు కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే బాలు నాయక్**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా రహదారుల నిర్మాణానికి 15 కోట్ల రూపాయలు పంచాయతీరాజ్ ట్రైబల్ వెల్ఫేర్ ఆర్ అండ్ బి శాఖల నుండి బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయినట్లు అందుకు సంబంధించిన జీవో ఎంఎస్ నెంబర్ 585 ప్రభుత్వం ఇచ్చినట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. నియోజకవర్గానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీరాజ్ శాఖ మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. బుధవారం దేవరకొండ మార్కెట్ యార్డ్ లోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల రెన్యువల్ కోసం మరో 25 కోట్ల రూపాయలు ప్రతిపాదనలు పంపినట్లు అవి రెండు మూడు రోజుల్లో మంజూరై జీవో నెంబర్ వస్తుందని ఆయన తెలిపారు. వీటితోపాటు గ్రామాలలో బీటీ రోడ్ల కోసం మరో 20 కోట్ల రూపాయలు ప్రతిపాదనలు పంపినట్లు ఆయన పేర్కొన్నారు .ఎస్ టి ఎఫ్ డి ద్వారా మరో 20 నుంచి 25 కోట్ల కొత్త ప్రతిపాదనలు పంపినట్లు ముఖ్యమంత్రి శాఖ కావడంతో ప్రతిపాదనలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఎస్టీ సబ్ ప్లాన్ నుంచి దేవరకొండ నియోజకవర్గం లోని అన్ని ఎస్సీ కాలనీలకు సిమెంట్ రోడ్ల నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా ప్రభుత్వం ఇవ్వడానికి ప్రతిపాదనలు అడిగిందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో సంవత్సరంలోనే ఎస్టీ ఎస్టీ సబ్ ప్లాన్ కు 10 కోట్ల రూపాయలు దారి మళ్లించి ఎస్సీ, ఎస్టీలను అభివృద్ధికి దూరం చేశారని ఆయన తెలిపారు గత ప్రభుత్వంలో ఎలాంటి నిధులు మంజూరు చేయకుండా కాలయాపనతో ప్రజలను మభ్య పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కన్వీనర్ ఎంఏ సిరాజ్ ఖాన్, సంజీవరెడ్డి ,మాధవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రత పరిరక్షణలో పోలీసు సేవలు, త్యాగాలు వెలకట్టలేనివి

**పోలీసు లేని సమాజం ఊహించలేనిది .సిఐ రామకృష్ణారెడ్డి**
**విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరులకు జోహార్లు. ఎస్సై ప్రవీణ్ కుమార్**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 23

మునగాల:శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు త్యాగాలు వెలకట్టలేనివని పోలీసు ప్రహర లేని సమాజం ఊహించలేనిదని తాము ఏదో ఒక చోట ఏదో ఒక రోజు అనుకోని ప్రమాదంలో మరియు దాడుల్లో ప్రాణాలు కోల్పోతామని తెలిసి కూడా ప్రజా శ్రేయస్సు కోసం ప్రజలకు సేవ చేసేందుకు పోలీసువృత్తికి అంకితమై ప్రాణాలకు ఎదురొడ్డి నిరంతరం సమాజానికి కాపలాధారిగా పని చేసే వ్యవస్థ ఒక పోలీసు వ్యవస్థ మాత్రమే అని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు, పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం మునగాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల నుండి గణపవరం ఫ్లైఓవర్ అండర్ పాస్ బ్రిడ్జి వరకు నిర్వహించిన పోలీస్ అమరవీరుల స్మారక శాంతి ర్యాలీకి వారు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఊపి శాంతిరాలిని ప్రారంభించారు, అనంతరం ఫ్లైఓవర్ అండర్పాస్ బ్రిడ్జి వద్ద,ఈ సంవత్సర కాలంలో దేశంలో అమరులైన 214 మంది పోలీసు సిబ్బంది, మరియు జవానుల త్యాగాలను స్మరించుకుంటూ అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి, పోలీసు అమరవీరుల ఆత్మకు శాంతి కలగాలని అమరవీరులకు కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించి అంజలి ఘటించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సీఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, శాంతి భద్రత రక్షణ, సమాజంలో శాంతి నెలకొల్పడంలో పోలీసు సిబ్బంది, నిత్యం పనిచేస్తున్నారని ఎండ, వాన చలి, రాత్రి పగలు అనే తేడా లేకుండా సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, పౌరుల రక్షణకు 24 గంటలు పని చేసేది ఒక్క పోలీస్ మాత్రమేనని. శాంతి భద్రతలను కాపాడుతూ విధి నిర్వహణలో ప్రతి సంవత్సరం ఎంతో మంది పోలీసు జవాన్లు అమరులవుతున్నారని అన్నారు. పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలు వెలకట్టలేనివని వారి





కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, వారి త్యాగాలు ఏమిచ్చినా ఏం చేసినా తీర్చలేనిదని, వారి ఆశయ సాధన కోసం పౌరులు పోలీసులు సిబ్బంది అధికారులు పనిచేయాలని అన్నారు, శాంతియుత సమాజ స్థాపనలో అందరూ కలిసి ముందుకు రావాలని అన్నారు. నేటి సమాజంలో ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారంటే పోలీసు అమరవీరుల త్యాగఫలమేనని అన్నారు. మంచి పని చేసినప్పుడు, త్యాగాలు చేసినప్పుడు సరైన గుర్తింపు ఉండదు, ఎక్కడో చిన్న తప్పు జరిగితే వ్యవస్థ మొత్తాన్ని చెడుగా చేస్తుంటారు, ఇలాంటి పరిస్థితుల్లో పోలీసు శాఖ, పోలీసులు మనోధైర్యం కోల్పోకుండా అత్యంత అప్రమత్తంగా పని చేయాలని అన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుండి 27 వరకు నిర్వహిస్తున్న పోలీస్ అమరవీరుల వారోత్సవాల ఆవిర్భావం గురించి వివరించారు. లడఖ్ లోని అక్సాయిచిన వద్ద సముద్ర మట్టానికి 6 వేల అడుగుల ఎత్తులో ఉన్న భూభాగం హాటి(స్ప్రింగ్స్ ప్రాంతంలో ఎస్పీ త్యాగి, డి.ఎస్.పి ధరం సింగ్ ఆధ్వర్యంలో సరిహద్దు ప్రాంతంలో కాపలా కాస్తున్న, రక్కి 10మంది సి.ఆర్.పి. జవానుల పై 1959 అక్టోబర్ 21వ తేదిన చైనా జావానులు ఆయుదాలతో దాడులు చేయగా, అక్కడ విధులు నిర్వహిస్తున్న మన దేశ సైనికులు చైనా సైనికులతో వీరోచితంగా పోరాడి అమరులయ్యారు అని. పూరన్సంగ్, శర్వణాదాస్, హంగ్ జిత్ సుబా, ఇమాన్ సింగ్, ధరం సింగ్, శినాథ్ ప్రసాద్, శ్చేరింగ్ నోర్బు నోర్బులామా, బేగ్జ్, మఖన్లాల్లు తమ కర్తవ్యపాలనలో ఆనాడు అమరులయిన జవానులు కాగా. ఎస్పీ త్యాగి టీమ్ ను చైనా సైనికులు భందించి చిత్రహింసలకు గురి చేసినారు అని. తమ శక్తినిమించిన పోరాటంలో ప్రాణాలు వదిలిన ఈ పది మంది పోలీసులు వీరోచిత కృత్యం దేశ ప్రజలలో విషాదంతో పాటు ఆరాధనాభావాన్ని దేశభక్తిని కూడా కలిగించిన సంఘటన అని . ఈ సంఘటనకు గుర్తుగా పోలీస్ అమరవీరుల ఆశయాలకు ప్రతిరూపంగా వారి వీర మరణంని గౌరవించుకునేందుకు ప్రతి అక్టోబర్ 21 నుండి 27 వరకు దేశవ్యాప్తంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని. నాటి నుండి అక్టోబర్ 21వ తేదిని పోలీసు సంస్మరణదినం (ఫ్లాగ్ డే) గా జరుపుకుంటున్నాం అన్నారు. నేటి ప్రశాంత సమాజం పోలీసు అమరవీరుల ప్రాణాల త్యాగ ఫలితమేనని, శాంతిభద్రతలు కాపాడుటలో పోలీసు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తూ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజలకు రక్షణ కల్పిస్తున్నారు అన్నారు. పోలీస్ అమరవీరుల స్మారక వారోత్సవాల సందర్భంగా మునగాల మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గం పోలీస్ అమరవీరుల స్మారకార్థం కొవ్వొత్తుల శాంతి ర్యాలీ సంస్మరణ సభ నిర్వహించడం అభినందనీయమని ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు, ఈ కార్యక్రమానికి జర్నలిస్టు సిహెచ్ సీతారాం అధ్యక్షత వహించగా, ఎంజీఎల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు అలుగుబెల్లి వెంకటరెడ్డి, నరసింహారావు, కృష్ణ, కాంచని కృష్ణమూర్తి,తాటికొండ శ్రీను,వల్లోజు శివ, పసుపులేటి వెంకన్న, కాసర్ల రామంజి, కందిబండ హరీష్, మరియు పోలీస్ సిబ్బంది పలువురు యువకులు విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

## పై వంతెన పనుల వేగం పెంచాలి: బల్దియా కమీషనర్ ఇలంబర్తి



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి జోన్‌లో పర్యటన బల్దియా నూతన కమీషనర్ ఇలంబర్తి బుధవారం శేరిలింగంపల్లి జోన్‌లో తొలిసారిగా పర్యటించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలిలో నూతనంగా నిర్మాణం అవుతున్న శిల్పా లే అవుట్ ఫ్లై ఓవర్ ఫేజ్ 2 పనులను హెచ్‌ఎండీఏ కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ప్రాజెక్టు సీఈ దేవానంద్, జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డిలతో కలిసి నూతన కమిషనర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ వరకు పనులను, తొలగించాల్సిన విద్యుత్ స్తంభాలు, విస్తరించాల్సిన రహదారులను చూసారు. అనంతరం కమీషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ ఫై ఓవర్ నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలని సూచించారు. నిత్యం ట్రాఫిక్‌తో ఉండే కీలక రహదారిపై ఈ పనులు జరుగుతున్నందున జాప్యం చేయవద్దని, గుత్తేదారు త్వరిత గతిన పూర్తి చేసేలా కృషి చేయాలని ఆదేశించారు. రహదారి విస్తరణకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాలు కేబుళ్ల మార్పులో సంబంధిత శాఖ నుంచి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ర్యాంపు నిర్మాణం నిమిత్తం తాత్కాలిక రహదారి నిర్మాణానికి విద్యుత్ కేబుళ్ల మార్పుతో ముడిపడి ఉన్నందున అధికారులు పనులను వేగవంతం చేయాలని కమీషనర్ ఇలంబర్తి స్పష్టం చేసారు. పై వంతెన నిర్మాణ పనులను అధికారులు ఎప్పటికపుడు పర్యవేక్షిస్తూ పురోగతి నమోదయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. కూడళ్ల అభివృద్ధి సుందరీకరణ పనులతో పాటు సర్వీసు రహదారుల నిర్మాణ ప్రక్రియను వేగం చేయాలని కమీషనర్ ఇలంబర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి జి ఎఫ్ డి ఎస్ సి ఎల్ అధికారులు జోన్ అధికారులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్‌కు మొట్టమొదటి సారిగా కరూర్ వైశ్య బ్యాంక్‌లో అకౌంట్ ప్రారంభించబడినది

**బొడ్డు బిక్షపతి గౌడ్ అధ్యక్షులు హయత్ నగర్ కోర్ట్.**



హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 23): హయత్ నగర్ లో కోర్టు ప్రారంబించి సుమారుగా 20 సంవత్సరాలు అవుతున్న నేటి వరకు బ్యాంకులో ఖాతా తీసుకోకుండా గత 20 సంవత్సరముల నుండి కొంతమంది న్యాయవాదులు ఆడహక్ కమిటీ ల పేరు మీద అకౌంట్ ఓపెన్ చేయకుండా డబ్బుల లెక్కలు లేకుండా చేయగా, 2024-2025 సంవత్సరంలో బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ జోక్యం చేసుకొని రికగ్నైజ్డ్ బాడీని ఎలక్షన్స్ ద్వారా ఏర్పాటు చేయడమైనది. ఆ ఎలక్షన్స్ ద్వారా ఎన్నుకోబడిన బాడీ సభ్యులు గత కొంత కాలం నుండి కృషి చేసి బుధవారం హయత్ నగర్ లోని కరూర్ వైశ్యా బ్యాంకులో అకౌంట్ ఓపెన్ చేయడం జరిగిందని, హయత్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హయత్ నగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ చరిత్రలో మొదటి సారిగా బ్యాంక్ అకౌంట్ ను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్, సిబ్బంది, హయత్ నగర్ కోర్ట్ భారసోసియేషన్ అధ్యక్షులు, టీపీసీసీ లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ బొడ్డు బిక్షపతి గౌడ్ , సహాయ కార్యదర్శి బండి నరేష్, కోశాధికారి తూర్పునూరు ఈశ్వర్ గౌడ్, కార్యనిర్వాహక సభ్యుడు అవనగంటి నాగిరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లకు ఇచ్చిన భూమిలో ధాన్యం కేంద్రాన్ని ఏర్పాటు చేయొద్దు



**తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టిన లబ్ధిదారులు**

**అధికారుల నిర్లక్ష్యంతో ఆగమవుతున్న ఇండ్ల స్థలాలు**

**ఆవేదనతో పట్టాలు పొందిన లబ్ధిదారులు...**



గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 23: గతంలో ప్రభుత్వం పేదలకు ఇండ్లకు ఇచ్చిన స్థలములో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గట్టుప్పల మండలం తెరటుపల్లి గ్రామానికి చెందిన కొంత మంది రైతులు బుధవారం గట్టుప్పల్ తహసిల్దార్, స్థానిక పోలీస్ స్టేషన్లో రైతులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. దీంతో గ్రామానికి చెందిన పట్టాలు పొందిన లబ్ధిదారులు మాకు ప్రభుత్వం పంపిణీ చేసిన స్థలంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయొద్దని ముందుగా పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకట్ రెడ్డికి మాకు ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయొద్దని ఆవేదన తమ సమస్యలను చెప్పుకున్నారు. ఆ తర్వాత తాహసిల్దార్ కార్యాలయం ముందు కొద్దిసేపు ఆందోళన చేశారు. అనంతరం ఆర్ఐ సురేష్ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఇల్లు లేని పేదలుగా మమ్మల్ని గుర్తించి ఇళ్ల స్థలాలను ఇచ్చింది. కానీ అధికారులు హద్దులను చూపించకపోవడంతో అట్టి భూమి ఆక్రమణ గురైన అధికారులు పట్టించుకోక, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేయడం వల్ల మాకు ఇచ్చిన భూములు ఆక్రమణకు గురవుతూ అన్యాయం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై గతంలో పలుమార్లు ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్, ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువెళ్లామని పై అధికారుల ఆదేశాల మేరకు ఆర్డిఓ సంఘటన స్థలానికి చేరుకొని భూములను పరిశీలించి మీకు ఇండ్లకు ఇచ్చిన భూములు మీవేనని అక్రమంగా ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారని తెలిపారు. కంపచెట్లు మొలిచిన ఈ భూమిలో పట్టాలు పొందిన మేము ఒక్కరికి 2000/చొప్పున 3 లక్షల వరకు డబ్బులను జమ చేసి స్థలాన్ని చదునుగా చేసి, ప్రైవేట్ సర్వేయర్ తో ఫ్లాట్లకు రాళ్లు నాటామని అన్నారు. చదును చేసిన భూమిని చూసి ఇప్పుడు కొంతమంది రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇక్కడనే ఏర్పాటు చేయాలని అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. మాకు ఇచ్చిన భూమిలో మేము ఇల్లు కట్టుకుంటాం హద్దులు చూపించి న్యాయం చేయాలని కోరారు. మా స్థలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండ, మాకు న్యాయం చేయాలని చండూరు సిఐ వెంకటయ్య ను కలిసి వినతిపత్రం అందజేశారు.

## నాబార్డ్ ఎఆర్ డి ఎస్ సేవలు మరువలేనిది

**మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్**

**బంజారా హ్యాండీ క్రాఫ్ట్స్ మర్రిచెట్టుతండా తండా**

**వారికి నాబార్డ్ హైద్రాబాద్ వారు సర్టిఫికెట్‌లు అందజేత**





దేవరకొండ నీలగిరి వార్త

నాబార్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ్ సెలబ్రేటింగ్ డెవలప్మెంట్ హ్యాండ్లూమ్స్ హ్యాండీక్రాఫ్ట్స్ కార్యక్రంలో హైద్రాబాద్ అమిర్ పేట్ కమ్మ సంఘం నందు ఏర్పాటు చేసిన ఏడు రోజుల బంజారా హ్యాండీక్రాఫ్ట్స్ చివరి రోజు పూర్తి అవడంతో నాబార్డ్ సీజీఎం ఉదయ్ భాస్కర్ , జిఎం గణపతి, జిఎం శ్వేతా చేతుల మీదుగా బంజారా హ్యాండీ క్రాఫ్ట్స్ మర్రిచెట్టుతండా వారికి సర్టిఫికెట్ లను అందచేశారు. మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ మాట్లాడుతూ ఎక్కడ ఉండే మారుమూల గిరిజన ప్రాంతమైన మర్రిచెట్టు తండా గ్రామం లో మహిళలు చేతి అల్లికలతో తయారుచేసిన వస్తువులను గుర్తించి హైదరాబాద్ నందు స్టాల్ ను ఏర్పాటు చేసినందుకు నాబార్డ్ దేవరకొండ ఏ ఆర్ డి ఎస్ వారికి గ్రామం తరుపున ప్రత్యేక ధన్యవాదములు, వారి కృషి ఎప్పటికి మరువలేనిది అని వారు చెప్పారు ఈకార్యక్రమంలో నాబార్డ్ అధికారులు, శ్వేతా విజయ్ తదితరులు పాల్గొన్నారు..

## భవిష్యత్ తరాల అభివృద్ధికై సహకరించండి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



శేరిలింగంపల్లి నియోజకవర్గం పిసిసి ప్రతినిధి సత్యం రావు హైదరాబాద్ నగరంలోని నీటి వనరులువాటి యొక్కఆక్రమణలపై తెలంగాగా ప్రజా ప్రభుత్వం తీసుకుటున్న చర్యలపై శేరి లింగంపల్లి నియోజకవర్గం పిసిసి ప్రతినిధి సత్యం రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు నిజనిజాలు వివరించే ప్రయత్నం చేయడం ద్వారా ప్రజల్లో ప్రజా ప్రభుత్వంకు అలాగే కాంగ్రెస్ పార్టికి ఉన్న చిత్తశుద్ధిని వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంపురాతన కాలం నుండి కాకతీయుల దగ్గర నుండి నిజాం రాజుల పరిపాలన వరకు తాగునీటి అవసరాలకు సాగునీటి అవసరాలకు ఎన్నోగొలుసుకట్టు చెరువులను నిర్మించారు స్వాతంత్ర్యం వచ్చినతరువాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల ఆధ్వర్యంలో బహుళార్థక సాధక ప్రాజెక్టులు నిర్మించారు అప్పటి హైదరాబాద్ ను సిటి అఫ్ లేక్స్ గాకూడా పిలుస్తారు హైదరాబాద్ నగరంలోని మూసినది నగరవాసుల తాగునీటి అవసరాలను తీర్చడమే కాకుండా సాగుకు కూడా ఉపయోగకరంగాఉండేది .గత ఈ కొన్ని దశాబ్దాల కాలంగా వేగవంతమైన అభివృద్ధి నగరంలోని చెరువులు మూసి పరివాహక ప్రాంతాలు అక్రమణకు గురై నగరంలోని చాలా ప్రాంతాలు ముంపుకు గురి కావడం జరుగుతుంది. దీనివల్ల ప్రజల జీవనప్రమాణాలు దెబ్బతినే పరిస్థితివచ్చిందిఅందువల్ల ఈ సమస్యలకు శాశ్వతపరిష్కారానికైతెలంగాణ రాష్ట్రాన్ని దేశం లో మరో స్థాయిలో నిలపాలంటే హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ మేటి నగరాల సరసన నిలబెట్టాలన్న సదుద్దేశంతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం హైడ్రా కమిషన్ మూసి రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేయడం జరిగింది. హైడ్రా జి హైదరాబాద్ డిసాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా యొక్క ముఖ్య ఉద్దేశం చెరువుల యొక్క ఎఫ్ టి ఎల్ బఫర్జోన్ ల పరిధిని ఆక్రమ ణలకు గురికాకుండా చూసు కోవ డం మరియు అక్రమ నిర్మాణలను తొలగించి వాటి పరిధిని పునర్విని యోగంలోకి తీసుకురావడం మూసి పరివాహక ప్రాంతం మొక్క అభివృద్ధిని జరపడం ద్వారా నగరానికి పెట్టుబడుల సమీకరణ అహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించి హైదరాబాద్ నగర వాసుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం వాటితో పాటు కొన్ని వేల ఉద్యోగాల రూపకల్పన జరుగుతుంది. ప్రతిపక్షాల కుట్ర రాష్ట్రంలో బిఆర్ ఎస్ బిజెపిలు కలిసి హైడ్రా చర్యలను తప్పుపడుతూ కబ్జాదారులకు అవినీతిపరులకు అం డగా ఉంటూ నగర భవిష్యత్తును అంధకారంలో ఉంచేందుకు కుట్ర పన్నుతున్నారు బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్య మంత్రి కెసిఆర్ హుస్సేన్ సాగర్ ప్రక్షాళన చేస్తానని ఆకా శహర్మ్యాలు నిర్మిస్తానని చెప్పి ప్రజలను మభ్యపెట్టారు కాని ఇప్పటివరకుదాని గురించి పట్టించకున్న పాపాన పోలేదు నగ రంలో ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలు కేవలం వారి పార్టీమ నుగడకువారి రాజకీయ స్వప్రయోజనాల కోసం తప్ప ప్రజల శాశ్వత అభివృద్ధి కాంక్షను కోరుకునే విధంగా లేవు పిసిసి ప్రతినిధి సత్యంరావు అన్నారు.

## ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశాన్ని జయప్రదం చేయాలి

మద్దిరాల నీలగిరి వార్త అక్టోబర్ 24



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో బుధవారం ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు మరియు తుంగతుర్తి ఇన్చార్జి పాల్వాయి బాలయ్య మాట్లాడుతూ ఈరోజు తుంగతుర్తిలో జరిగే ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ఎమ్మార్పీఎస్ మద్దిరాల మం డలంలోని గ్రామాల అధ్యక్షులు కార్య దర్శులు కమిటీతో పాటు రాష్ట్రస్థాయి మం డల స్థాయి జిల్లాస్థాయి నియోజక వర్గస్థాయి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులుకార్యకర్తలుఅధిక సంఖ్యలో పాల్గొని యొక్క సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## టౌన్ ప్లానింగ్ నిద్రావస్థలో ఉందా ?

**ఇష్ట రాజ్యంగా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే పట్టించుకోరా?**

**రాఘవేంద్ర కాలనీ, శ్రీరాం నగర్, నల్ల గండ్ల హూడా లో అక్రమ నిర్మాణాలు**





శేరిలింగంపల్లి నీలగిరి వార్త

నల్ల గండ్ల హుడా కాలనీలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు అంటున్నారు కొందరైతే ఏకంగా 60,70, గజాలలోనే నాలుగు, ఐదు అంతస్తులు నిర్మాణాలు జరుగుతుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు నిద్ర అవస్థ లో ఉన్నారా అని స్థానికులు వాపోతున్నారు ఈ మధ్య. జోన్ పరిధిలో చైన్ మైన్ల ను మార్చడం వల్ల కొందరు బిల్డర్లు ఇదే అదనుగా భావించి అంతస్తులను పెంచుకుంటూ పోతున్నారని అంటున్నారు ఇప్పటికైనా కొత్త గా వచ్చిన సెక్షన్ ఆఫీసర్లు కానీ,చైన్ మైన్లు కాని హుడా కాలనీ లో పర్యటించి లేదా తగిన సమాచారము తెప్పించుకుని తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్జీవో బృందం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: కామారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ని జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి అధ్యక్షతన మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ ని శాలువా మరియు పూల బొకెతో ఘనంగా సన్మానించడం జరిగింది. సంస్థ అభివృద్ధి, జిల్లా గ్రంథాలయం పేద విద్యార్థులకు ఎన్నో విధాలుగా సహాయపడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బాధ్యులు నాగరాజు, కోశాధికారి దేవరాజు ఉపాధ్యక్షులు యు.సాయిలు లక్ష్మణ్ ఇరిగేషన్ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్ సిటి ప్లానర్‌ను కలిసిన పి ఏ సి చైర్మన్ గాంధీ

శేరిలింగంపలి నీలగిరి వార్త

జి హెచ్ ఎం సి ప్రధాన కార్యాలయం లో చీఫ్ సిటీ ప్లానార్( సీసీపీ) శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు లింక్ రోడ్డుల అభివృద్ధి పై చర్చించిన పి ఏసి . చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని రోడ్లు, లింక్ రోడ్లకు ,రోడ్ల విస్తరణ పనులకు ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సాంకేతిక ప్రాసెస్ త్వరితగతిన జరిగేలా చూడాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసే విధంగా ప్రజల మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం మరిన్ని లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలని,స్థల సేకరణ జరిగి పెండింగ్ లో ఉన్న లింకు రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని సీసీపీ శ్రీనివాస్ దృష్టికి పి ఏ సి చైర్మన్ గాంధీ తీసుకురావడం జరిగినది.

1.శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని
2. జె ఎన్ టి యూ నుండి ప్రగతి నగర్ వరకు రోడ్డు విస్తరణ , ఫ్లై ఓవర్ నిర్మాణం
3. అపర్ణా హిల్ పార్క్ నుండి గంగారాం చెరువు వద్ద హనుమాన్ దేవాలయం వద్ద జాతీయ రహదారికి కలిపే లింక్ రోడ్డు పనులు
4. హెచ్ ఎం టి స్వర్ణపురి నుండి పి జే ఆర్ ఎనక్లేవ్ వరకు లింక్ రోడ్డు
5. నల్లగండ్ల నుండి శేరిలింగంపల్లి జోనల్ ఆఫీస్ వరకు కలిపే లింక్ రోడ్డు
6. మియాపూర్ ప్రధాన రహదారి నుండి కల్వరి టెంపుల్ మీదుగా విజ్ఞాన్ స్కూల్ వరకు కలిపే ఫ్లై ఓవర్ , లింక్ రోడ్డు పనులు.
7. ముంబాయి జాతీయ రహదారి మై హోమ్ జ్యూవెల్ నుండి వయా రైల్వే ట్రాక్ మీదుగా జోనల్ కార్యాలయం కు కలిపే ఫ్లై ఓవర్ మరియు లింక్ రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.
8.హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నాగార్జున హోమ్స్ లింక్ రోడ్డు

పైన పేర్కొన్న లింక్ రోడ్లు, రోడ్డు విస్తరణ పనుల పురోగతి పై,అసంపూర్తిగా మిగిలిపోయిన



నాలాల త్వరగా పూర్తయ్యేలా చూడలని సీసీపీ శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది అని పి ఏ సి చైర్మన్ ఆరెక పూడి గాంధీ తెలియచేసారు. దీనికి సీసీపీ శ్రీనివాస్ సానుకూలంగా స్పందించడం జరిగినది అని, వెంటనే పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలియచేసారు.అదేవిధంగా సకాలంలో రోడ్లు, లింక్ రోడ్లు,అసంపూర్తిగా మిగిలిపోయిన నాల విస్తరణ పనులు పూర్తి అయ్యేలా చూస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని,ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అసంపూర్తిగా మిగిలిపోయిన లింక్ రోడ్ల పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని సీసీపీ శ్రీనివాస్ తెలియచేసారు.